vaarthapatrika.com

# వార్తపత్రిక

జాతీయ తెలుగు దినపత్రిక

vaarthapatrika.com / epaper.vaarthapatrika.com

TS-02-0297488

విలేకరులు కావలెను
వార్తపత్రిక

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా వెలువడుతున్న వార్తపత్రిక దినపత్రికలో బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సాహవంతులైన యువతి,యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 9490617567- 87903 15659

ఎడిటర్ : మరే చిన్న బాబు తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 01 సంచిక : 105 శనివారం , మే 16, 2026 , పేజీలు -08 వెల : 2 /-

## హైస్పీడ్ రైలు కారిడార్ ప్రాజెక్టులు

- రైల్వేశాఖతో కలసి ప్రతిపాదనలు సిద్ధం చేయండి
- అధికారులను ఆదేశించిన సిఎస్ రామకృష్ణారావు



**హైదరాబాద్,మే 15 :** హైదరాబాద్ కేంద్రంగా ప్రతిపాదిత హైస్పీడ్ రైలు కారిడార్ ప్రాజెక్టులపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో ఆయన సమీక్షించారు. తెలంగాణ ప్రభుత్వం, కేంద్ర రైల్వే శాఖ భాగస్వామ్యంతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సి.ఎస్ అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టు రిపోర్టులు, ప్రాజెక్టు అమలులో అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో కలసి పనిచేయాలని, ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ, కనెక్టివిటీ, మిగతా2లో...

## 2034 వరకు నేనే ముఖ్యమంత్రిని...

ఆ తరవాత జాతీయ రాజకీయాల్లోకి వెళతా

రాహుల్‌ను ప్రధానిని చేయడమే లక్ష్యంగా పనిచేస్తా..

రాహుల్ తరవాత సెకండ్ ప్లేస్ ఆక్రమిస్తా

సిఎం రేవంత్ రెడ్డి మరోమారు సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్,మే 15 :** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. 2034లో రాష్ట్రంలో కాంగ్రెస్‌ను గెలిపించి జాతీయ రాజకీయా ల్లోకి వెళ్తానని చెప్పారు. అప్పటి వరకు తానే సీఎంగా ఉంటానన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీని ప్రధానిని చేయడమే తన లక్ష్యమని చెప్పారు. జాతీయ రాజకీయాల్లోకి వెళ్లి రాహుల్ తర్వాతి స్థానంలో ఉంటానని వ్యాఖ్యానించారు. దేశంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడమే రాహుల్ గాంధీ లక్ష్యమన్నారు. ఆయనకు ప్రధాని కావాలనే కోరిక లేదని.. ఆ పదవికి పోటీ పడాలని తాను ఒప్పించానని రేవంత్ చెప్పారు. గాంధీ కుటుంబానికి దేశం పట్ల విశ్వాసం ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మిగతా2లో...

## తెలంగాణలో ఇప్పట్లో ఎన్నికలు లేవు

- సర్ ప్రక్రియను హడావిడిగా అమలు చేయడం తగదు
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషన్‌కు పిసిసి వినతి



**హైదరాబాద్,మే 15 :**ఎస్ఐఆర్‌ను హడావిడిగా చేయాల్సిన అవసరం లేదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. సర్ అంశంపై పీసీసీ బృదం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించింది. అనంతరం మహేశ్‌గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ వల్లే మిగతా2లో...

## నీట్ పరీక్ష కొత్త షెడ్యూల్ విడుదల

- జూన్ 21న ఎగ్జామ్ నిర్వహణకు తేదీ ఖరారు



2లో

## పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల

- లీటర్‌పై కనీసంగా రూ.3 పెంపు
- ధరలు పెంచుతూ ఆయిల్ కంపెనీల నిర్ణయం




**న్యూఢిల్లీ,మే 15 :** ఊహించి నట్లుగానే.. దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయి. లీటరు పెట్రోల్‌పై సగటున రూ.3, డీజిల్‌పై రూ.3 పెంచుతూ ఆయిల్ కంపెనీలు నిర్ణయం తీసుకున్నాయి. పెరిగిన ధరలు శుక్రవారం ఉదయం 6 గంటల నుంచే అమల్లోకి వచ్చాయి. పశ్చిమాసియాలో కొనసాగుతోన్న సంక్షోభం నేపథ్యంలో.. ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు ధరలు పెరిగాయి. అయినప్పటికీ.. ప్రభుత్వరంగ చమురు కంపెనీలు దాదాపు 11 వారాల పాటు ఇంధన ధరలను స్థిరంగా ఉంచాయి. అయితే, అవి తీవ్ర ఆర్థికఒత్తిళ్లు ఎదుర్కొంటున్న నేపథ్యంలో.. లీటరుకు రూ.3 పెంచి వాహనదారులపై కొంత భారాన్ని మోపాయి. 2022 ఏప్రిల్ నుంచి పెట్రోల్, డీజిల్ ధరలు దాదాపు మారలేదు. అయితే, లోక్‌సభ ఎన్నికలకు ముందు 2024 మార్చిలో లీటరుకు రూ.2 చొప్పున తగ్గించాయి. తాజా ఉద్రిక్తతల నేపథ్యంలో దేశంలో ఇంధన ధరలు పెరుగుతాయంటూ ఇటీవల పెద్దఎత్తున ప్రచారం జరిగింది. అయితే, సరిపడా మిగతా2లో...

## జహీరాబాద్‌లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్

- రూ.650 కోట్ల పెట్టుబడితో భారీ ఫుడ్ ఇండస్ట్రీ
- దామోదరతో కలసి ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు
- త్రీ ట్రిలియన్ ఎకానమీ లక్ష్యం అని వెల్లడి



**సంగారెడ్డి,మే 15 :** తెలంగాణ రైజింగ్‌తో త్రీ ట్రిలియన్ ఎకానమీ కోసం తాము పనిచేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వ్యాఖ్యానించారు. జహీరాబాద్ లాంటి ప్రాంతంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు కోసం తాము కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. శుక్రవారం కొండాపూర్ మండలం తొగరపల్లిలో మంత్రులు శ్రీధర్ బాబు, మిగతా2లో...

## తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు

- కేశరావు ఛైర్మన్‌గా కమిటీ ఏర్పాటు




**హైదరాబాద్,మే 15 :** ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను గుర్తించి, వారి సేవలు,త్యాగాలను గౌరవించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు సాధారణ పరిపాలన మిగతా2లో...


2లో

## ఆత్మహత్యలు కావు.. వ్యవస్థలు చేసిన హత్యలు

- నీట్ విద్యార్థుల ఆత్మహత్యపై రాహుల్ ఆందోళన
- ప్రభుత్వం ఎప్పుడు కళ్లు తెరుస్తుందని ప్రశ్న

## పెట్రో ధరల పెంపు అనివార్యం

- కాంగ్రెస్, బిఆర్ఎస్‌లవి పనీపాటలేని విమర్శలు
- మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్,మే 15 :** పెట్రోల్, డీజిల్ ధరల పెంపును అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలు రాజకీయంగా వాడుకొంటున్నాయని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఈ రెండు పార్టీలకు పనీపాట లేదని.. అందువల్లే ఈ తరహా ఆరోపణలు చేస్తున్నాయంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దయచేసి ఆ యా పార్టీల నేతల మిగతా2లో...

## భూగర్భజలాల సంరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు

- త్రాగు నీటి భద్రత పై ప్రత్యేక దృష్టి
- నీటి లభ్యత పెరగడంతో పాటు వినియోగం పెరుగుతుంది
- ఫ్లోరైడ్,నైట్రేట్ వంటి సమస్యాత్మక అంశాలపై ప్రత్యేక దృష్టి: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి


2లో

## కర్ణాటకలో ఘోర రోడ్డు ప్రమాదం

- బ్రిడ్జిపై నుంచి అదుపుతప్పి కిందపడ్డ ట్రాక్టర్
- ప్రమాదంలో ఆరుగురు దుర్మరణం


2లో

# హైస్పీడ్ రైలు కారిడార్ ప్రాజెక్టులు

(మొదటి పేజీ తరువాయి)

మౌలిక వసతుల అభివృద్ధి, ఇతర అంశాలపై తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. హైదరాబాద్ నుండి ముంబై, చెన్నై, బెంగళూరు ప్రధాన నగరాలకు అనుసంధానించే హై స్పీడ్ రైల్ ప్రాజెక్టు వలన తెలంగాణ రైజింగ్ 2047 ఎకనామిక్ గ్రోత్ కారిడార్ గా అభివృద్ధి చెందే అవకాశం ఉందని సి.ఎస్ పేర్కొన్నారు. దేశంలో వేగవంతమైన రవాణా వ్యవస్థకు హై స్పీడ్ రైలు ప్రాజెక్టు నిలుస్తుందని, ప్రజల భవిష్యత్ అవసరాలకు, పారిశ్రామిక, ఐటి, పర్యాటక రంగాలలో అభివృద్ధికి ఈ ప్రాజెక్ట్ ఉపకరిస్తుందని సి.ఎస్ తెలిపారు. హైదరాబాద్, పూనే,ముంబై హై స్పీడ్ రైల్ మార్గానికి సంబంధించి డి.పి.ఆర్ సిద్ధం అయ్యిందని రైల్వే అధికారులు తెలిపారు. సూమారు 671 కి. మీటర్ల మార్గానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామని, తెలంగాణ రాష్ట్రంలో 93 కి. మీటర్ల మేరకు భూ సేకరణ అవసరం ఉంటుందని, అదేవిధంగా హైదరాబాద్ - బెంగళూరు కారిడార్, హైదరాబాద్-చెన్నై కారిడార్ లో సూమారు 123 కి.మీటర్ల నిడివిలో భూసేకరణ అవసరమని, కోకాపేట, శంషాబాద్ ప్రాంతాలలో రైల్వే డిపోలకు కొంత భూసేకరణ చేయాలని అధికారులు పేర్కొన్నారు. వీటికి సంబంధించి రోడ్లు, భవనాల శాఖ, హెచ్.యం.డి.ఎ, జీఎంఆర్ ఎయిర్ పోర్టు అధికారులు కేంద్ర రైల్వే ప్రాజెక్టు అధికారులతో సమన్వయం చేసుకొని హై స్పీడ్ రైలు ప్రాజెక్ట్ కు సహకరించాలని సి.ఎస్ అన్నారు. ఈ సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు వికాస్ రాజ్, నవీన్ మిట్టల్, ఊఓఅం మెట్రోపాలిటన్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, కేంద్ర రైల్వే శాఖ అధికారులు, జీఎంఆర్ ఎయిర్ పోర్టు అధికారులు పాల్గొన్నారు.

# భూగర్భ జలాల సంరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు

**హైదరాబాద్,మే 15 :**భూగర్భ జలాల సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.ప్రజలకు తాగునీటి భద్రత కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు.ఫ్లోరైడ్, నైట్రేట్ వంటి సమస్యాత్మక అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన తెలిపారు.శుక్రవారం సాయంత్రం డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి గ్రౌండ్ వాటర్ డిపార్ట్‌మెంట్ అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. నీటిపారుదల శాఖా ప్రధాన కార్యదర్శి ఇ. శ్రీధర్,గ్రౌండ్ వాటర్ డైరెక్టర్ లక్ష్మణ్ ,డిప్యూటి డైరెక్టర్ పి.జ్యోతికుమార్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో భూగర్భ జలాల సంరక్షణ అన్నది అత్యంత ప్రాధాన్యతంశమని ఈ విషయంలో రైతులకు ప్రత్యేక అవగాహన కలిగించెందుకు అధికారులు చొరవ చూపాలని ఆయన సూచించారు. అదే సమయంలో నీటిని సమర్థవంతంగా వినియోగించుకునేలా చూడడంతో పాటు వృధా గా పోయే నీటిని నియత్రించేందుకు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు.తెలంగాణా రాష్ట్రంలో భూగర్భ జలాల లభ్యత పెరుగుతున్నప్పటికీ అదే స్థాయిలో నీటి వినియోగం పెరుగుతున్నందున నీటి వృధాను అరికట్టేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. 2024 తో పోల్చిచూసినపుడు 2025 లో జలాల వినియోగం 45.93 శాతం నుండి 46.86 శాతానికి పెరిగిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు.భూగర్భ జలాల సంరక్షణ అనేది ఒక ఉద్యమంలా ప్రజల్లోకి టిదుకెళ్లాలని నీటి సంరక్షణలో ప్రతీ ఒక్కరిని భాగస్వామ్యం చేయాల్సిన ఆవశ్యకతను ఆయన అధికారులకు వివరించారు. అధికంగా భూగర్భ జలాల వినియోగం అవుతున్న ప్రాంతాలలో భవిష్యత్ అవసరాల దృష్ట్యా నియంత్రణ మీద దృష్టి సారించేయాలన్నారు. వర్షపు నీటిని ఒడిసి పట్టుకునెందుకు గాను ఇంకుడుగుంటల నిర్మాణాన్ని ఇబ్బడిముబ్బడిగా ప్రోత్సాహించాలని ఆయన చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా భూగర్భజలాల పరిమాణాలని నిరంతరం గుర్తించేందుకు వీలుగా 1,771 ఫిజోమీటర్లను వినియోగిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.పైగా భూగర్భ జలాల నియంత్రణతో గ్రౌండ్ వాటర్ డిపా÷-టం÷-మెంట్ కు ఆదాయం లభిస్తుందన్నారు. పరిశ్రమలు, మైనింగ్ యూనిట్లు,అపార్టుమెంట్లు,ప్యాజ్డ్ డ్రింకింగ్ వాటర్ యూనిట్లకు భూగర్భ జలాల వినియోగానికి అనుమతులు ఇవ్వడం ద్వారా వినియోగ చార్జీల రూపంలో 25.80 కోట్లు గడించినట్లు ఆయన తెలిపారు. జాతీయ హైడ్రాలోజి ప్రాజెక్టు అమలులో ఉత్తమ పనితీరు కనబర్చిన శాఖల్లో తెలంగాణా గ్రౌండ్ వాటర్ విభాగం ఒకటిగా గుర్తింపు పొందడం అభినందనీయమని, ఇకపై భూగర్భ జలాల నిర్వహణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పాటు కృత్రిమ మేధస్సు తో మరిన్ని సత్ఫాలితాలూ సాధించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

# జహీరాబాద్‌లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్

(మొదటి పేజీ తరువాయి)

దామోదర రాజనర్సింహలు పర్యటించారు. రూ.650 కోట్ల పెట్టుబడితో 44 ఎకరాల్లో భారీ ఫుడ్ ఇండస్ట్రీకి మంత్రులు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్మలా జగ్గారెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పాల్గొన్నారు. 1500 మంది స్థానిక మహిళలకు ఉపాధి కల్పనే లక్ష్యంగా కేజేఎస్ యూనిట్‌కి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడారు. తొగర్‌పల్లిలో ఇంత పెద్ద పరిశ్రమ రావడానికి నిర్మల జగ్గారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి కారణమని చెప్పుకొచ్చారు. 1500 మంది మహిళలకు ఈ పరిశ్రమతో ఉపాధి లభిస్తుందని తెలిపారు. ఈ పరిశ్రమ పూర్తిగా కాలుష్య రహితమని అన్నారు. ఈ ప్రాంత ప్రజలకు ఉపాధి కల్పించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. రాబోయే కాలంలో అంతర్జాతీయ కారిడార్‌లో ఓ ఇండస్టీ నెలకొల్పుతామని వెల్లడించారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అంతర్జాతీయ సదస్సులో పాల్గొని పరిశ్రమల కోసం పెట్టుబడులను ఆకర్శిస్తున్నామని చెప్పుకొచ్చారు. స్థానిక యువతకు ఉపాధే లక్ష్యంగా తాము పనిచేస్తున్నామని తెలిపారు. రాబోయే కాలంలో 2047 నాటికి దేశ జాతీయ ఉత్పత్తిలో 10 శాతం ఉత్పత్తి పెంచేలా తాము పనిచేస్తున్నామని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనే మొదట పరిశ్రమలు సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులో ఏర్పడ్డాయని మంత్రి దామోదర రాజనర్సింహ వ్యాఖ్యానించారు. మంత్రి శ్రీధర్‌బాబుకి పరిశ్రమల శాఖ తగినవిధంగా సెట్ అవుతుందని తెలిపారు. మెదక్ ప్రజలు చాలా అదృష్టవంతులని చెప్పుకొచ్చారు. వెనుకబడ్డ ప్రాంతాల్లో పరిశ్రమలు వస్తే ఆ ప్రాంత ప్రజలకు ఉపాధి లభిస్తుందని దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. మంత్రి శ్రీధర్ బాబు ఈ పరిశ్రమ ఏర్పాటు కోసం సహకరించారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తెలిపారు. 1500 మంది మహిళలకు ఈ పరిశ్రమతో ఉపాధి లభిస్తుందని అన్నారు. సంగారెడ్డి జిల్లాకు కేంద్ర సంస్థలను తీసుకువచ్చామని జగ్గారెడ్డి తెలిపారు.

# 2034 వరకు నేనే ముఖ్యమంత్రిని...

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ తనకు చాలా చొరవ ఉందని పేర్కొన్నారు. తన గీత తాను దాటనని స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్ వేదికగా సీఎం మాట్లాడారు. టీడీపీలో పదేళ్లు పనిచేశానని.. సీఎం చంద్రబాబు ఇప్పటికి తనను గౌరవిస్తారని ప్రస్తావించారు. పార్టీని వదిలిపెట్టిన తర్వాత నాయకుల మధ్య మంచి సంబంధాలు ఉండటం చాలా అరుదని తెలిపారు.. పార్టీని వదిలిపెట్టే సమయంలో విజయవాడకు వెళ్లి చంద్రబాబుకు చెప్పి వచ్చానని గుర్తుచేశారు.. కాంగ్రెస్‌ను దేశంలో అధికారంలోకి తేవాలని రాహుల్ గాంధీకి లక్ష్యం ఉందని...కాని ప్రధాని కావాలన్న లక్ష్యం లేదని స్పష్ట చేశారు. వికారాబాద్‌లో జరిగిన కాంగ్రెస్ సమావేశంలో ప్రధాని పదవి తీసుకోవాలని తానే రాహుల్ గాంధీకి చెప్పి ఒప్పించానని ప్రస్తావించారు. ఇప్పుడు జనం స్విగ్గి పాలిటిక్స్ కోరుకుంటున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఇండియా కూటమి నుంచి ప్రధాని అభ్యర్థి రాహుల్ గాంధీనే అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ముందు ప్రకటించి తర్వాత ఇండియా కూటమిని ఒప్పిస్తామని తెలిపారు. ఇండియా కూటమి తరుపున ఒక పాలసీ డాక్యూమెంటును తీసుకువచ్చి ప్రజలను తీర్పు ఇవ్వమని కోరతామని అన్నారు. 2024 నుంచి 2034 వరకు కాంగ్రెస్‌కు అధికారం ఇస్తారని చెప్పుకొచ్చారు.. 2034 వరకు తాను తెలంగాణలోనే ఉంటానని.. ఈ ప్రజల కోసమే పనిచేస్తానని తెలిపారు. పదిశాతం జీడీపీని తెలంగాణ దేశానికి ఇచ్చేలా పనిచేస్తానని స్పష్టం చేశారు. 2034 వరకు తానే ముఖ్యమంత్రినని చెప్పుకొచ్చారు. 2034 తర్వాత తాను ముఖ్యమంత్రిగా ఉండనని.. తర్వాత తరానికి అవకాశం ఇస్తానని తెలిపారు. దేశానికి కూడా సేవలందిస్తా అని.. తన అనుభవాన్ని దేశం కోసం పంచుతానని చెప్పుకొచ్చారు. రాహుల్ గాంధీని ప్రధానిని చేసిన తర్వాత.. ఆయన ఏ బాధ్యతలు అప్పగించిన తీసుకుంటానని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# ఆత్మహత్యలు కావు.. వ్యవస్థలు చేసిన హత్యలు

**న్యూఢిల్లీ,మే 15 :** నీట్ పరీక్షల రద్దుతో ఆత్మహత్యలు చేసుకున్న విద్యార్థులవి వ్యవస్థలు చేసిన హత్యలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నీట్ పరీక్షలకు సంబంధించిన ఆత్మహత్య ఘటనలపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్షల కుంభకోణాలు, అవినీతి కారణంగా విద్యార్థుల భవిష్యత్తు నాశనమవుతోందని ఆరోపించారు. సోషల్ మీడియా వేదికగా రాహుల్ గాంధీ పోస్టు పెట్టారు. లఖింపూర్ ఖేరికి చెందిన 22 ఏళ్ల హృతిక్ మిశ్రా చివరిసారిగా 'నేను ఇకపై పోటీ పరీక్షలు రాయను' అని చెప్పిన మాటలను ప్రస్తావిస్తూ రాహుల్ గాంధీ భావోద్వేగానికి గురయ్యారు. మూడోసారి నీట్ పరీక్ష రాస్తున్న హృతిక్, పరీక్ష రద్దు కావడంతో తీవ్ర మనోవేదనకు గురై ఆత్మహత్య చేసుకున్నాడని పేర్కొన్నారు. అలాగే ఉనీజీలో కూడా నీట్ పరీక్ష రాసిన మరో విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడని గుర్తుచేశారు. ఈ ఘటనలు కేవలం ఆత్మహత్యలు కావని, అవినీతి వ్యవస్థ చేసిన హత్యలని రాహుల్ గాంధీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పరీక్ష చేతిలో విద్యార్థులు ఓడిపోలేదు.. అవినీతి వ్యవస్థ చేతిలో బలయ్యారని అన్నారు. 2015 నుంచి 2026 వరకు దేశవ్యాప్తంగా 148 పరీక్షల కుంభకోణాలు వెలుగుచూశాయని ఆయన ఆరోపించారు. వాటిలో 87 పరీక్షలు రద్దయ్యాయని, దాదాపు 9 కోట్ల మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రభావితమైందని పేర్కొన్నారు. ఈ 148 కుంభకోణాల్లో కేవలం ఒక్కరికే శిక్ష పడిందని, సీబీఐ 17 కేసులు, ఈడీ 11 కేసులు నమోదు చేసినప్పటికీ ఎవరూ బాధ్యత వహించలేదని విమర్శించారు. ప్రత్యేకంగా నీట్, ఏఐపీఎంటీ మరియు ఇతర వైద్య ప్రవేశ పరీక్షల్లోనే 15 కుంభకోణాలు జరిగాయని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ వ్యవహారాల్లో బాధ్యులైన అధికారులు, మంత్రులు రాజీనామా చేయకపోవడం అత్యంత సిగ్గుచేటని అన్నారు. కొందరిని తొలగించినట్లు చూపించి, తిరిగి ఉన్నత పదవుల్లో నియమిస్తున్నారని ఆరోపించారు. మోసానికి సహకరించే వారికి బహుమతులు లభిస్తుండగా, పరీక్షలు రాసే పిల్లలు ప్రాణాలు కోల్పోతున్నారు అంటూ కేంద్ర ప్రభుత్వంపై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రధాని మోడీని ఉద్దేశించి, మీలో జవాబుదారీతనం మేల్కొనడానికి ఇంకా ఎంతమంది హృతిక్‌లు కావాలని ప్రశ్నించారు. విద్యార్థుల బాధ తన బాధ అని, వారి భవిష్యత్తును దోచుకున్న వారు తప్పకుండా సమాధానం చెప్పాల్సి ఉంటుందని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు.

# పెట్రో ధరల పెంపు అనివార్యం

(మొదటి పేజీ తరువాయి)

మాటలు విని మోసపోవద్దంటూ ప్రజలకు స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లో పెట్రోల్, డీజిల్ ధరలు పెంపుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. దేశవ్యాప్తంగా పెట్రోలు ధరలు పెరిగాయన్నారు. ఈ పెంచిన ధరలు శుక్రవారం ఉదయం నుంచి అమల్లోకి వచ్చాయని చెప్పారు.

అమెరికా, ఇరాన్ యుద్ధ ప్రభావంతోనే పెట్రోల్, డీజిల్ ధరలు పెంపు అనివార్య మైందన్నారు.

అంతేకానీ ఇది ప్రజల మీద భారం వేసేందుకు కాదన్నారు. క్రూడాయిల్ దిగుమతికి భారీగా ఖర్చు అవుతుందని వివరించారు. అందుకోసమే కేంద్రం ఈ నిర్ణయం తీసుకుందని ఆయన వివరించారు.

అంతర్జాతీయ స్థాయిలో అమెరికా, జర్మనీ, జపాన్ తదితర దేశాల్లో పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సోదాహరణగా వివరించారు.

పెట్రోల్, డీజిల్ లీటర్ ధరలు రూ.3కు పైగా పెంచుతూ ఆయిల్ కంపెనీలు నిర్ణయం తీసుకున్నాయి. వీటి ధరలు పెంచడం వల్ల ప్రజలపై అదనపు భారం పడుతుందంటూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు విమర్శలు గుప్పిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పైవిధంగా స్పందించారు.

# నీట్ పరీక్ష కొత్త షెడ్యూల్ విడుదల

**న్యూఢిల్లీ,మే 15 :** ప్రశ్నపత్రం లీక్ ఆరోపణలతో రద్దయిన నీట్ యూజీ 2026 పరీక్షను మళ్లీ నిర్వహించేందుకు షెడ్యూల్ ఖరారైంది. జూన్ 21న, ఆదివారం ఈ పరీక్ష జరగనున్నట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ శుక్రవారం వెల్లడించింది. ఈ మేరకు ఎన్‌టీఏ తమ ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. రీఎగ్జామ్‌కు సంబంధించి అధికారిక మార్గాల్లో వచ్చే సమాచారాన్నే విశ్వసించాలని విద్యార్థులను ఎన్‌టీఏ కోరింది. హాల్‌టికెట్, ఇతరత్రా వివరాలను త్వరలోనే వెల్లడించనుంది. దేశవ్యాప్తంగా వైద్య కళాశాలల్లో ఎంబీబీఎస్, బీడీఎస్ తదితర కోర్సుల్లో ప్రవేశాల కోసం మే 3వ తేదీన జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష-యూజీని (నీట్-యూజీ) నిర్వహించిన సంగతి తెలిసిందే. దేశంలోని 551 నగరాలు, విదేశాల్లోని 14 నగరాల్లో ఈ పరీక్ష జరిగింది. అయితే, ఈ పరీక్ష ప్రశ్నపత్రాలు కొన్నిచోట్ల లీకయ్యాయని వచ్చిన ఆరోపణల నేపథ్యంలో నాటి పరీక్షను రద్దు చేస్తున్నట్లు ఎన్‌టీఏ ప్రకటించింది. దీంతో దేశవ్యాప్తంగా ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న 23 లక్షల మంది మళ్లీ పరీక్ష రాయాల్సిన పరిస్థితి ఏర్పడింది. కాగా.. రీఎగ్జామినేషన్‌కు మరోసారి దరఖాస్తు చేసుకోనక్కర్లేదని, ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదని ఎన్‌టీఏ స్పష్టం చేసింది. ఇదిలాఉండగా.. నీట్ పేపర్ లీక్‌పై సీబీఐ దర్యాప్తు కొనసాగుతోంది. ఇప్పటికే పలువురు కీలక నిందితులను అరెస్ట్ చేసి విచారిస్తున్నారు. రాజస్థాన్‌లోని సికార్‌లో ఈ లీకేజీ వ్యవహారం బయటపడింది. సుమారు 410 ప్రశ్నలతో ఒక గెస్ పేపర్ పరీక్షకు ముందే విద్యార్థులకు అందగా.. అందులోని 120 కెమిస్ట్రీ ప్రశ్నలు పరీక్షలో వచ్చాయనే ఆరోపణలొచ్చాయి. ప్రశ్నల క్రమంతో పాటు ఆప్షన్లు కూడా ఒకే వరుసలో ఉండటంతో లీక్ జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధరించారు. మహారాష్ట్రలోని నాసిక్ నుంచి ప్రశ్నపత్నం లీక్ అయి ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు. అక్కడి నుంచి రాజస్థాన్, హరియాణా, జమ్మూకశ్మీర్, కేరళ సహా పలు రాష్ట్రాలకు చేరినట్లు దర్యాప్తులో తేలింది. ఈ పేపర్ కోసం విద్యార్థుల నుంచి రూ.5 లక్షల వరకు వసూలు చేసినట్లు సమాచారం.

# పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల

(మొదటి పేజీ తరువాయి)

నిల్వలు ఉన్నాయంటూ కేంద్రం వాటిని ఎప్పటికప్పుడు తోసిపుచ్చుతూ వచ్చింది. ఈ క్రమంలో ధరలు పెంచడం గమనార్హం.ఇంధన ధరలు భారీగా పెరిగే అవకాశం ఉందనే వార్తలు దేశంలోని వాహనదారులను ఆందోళనకు గురిచేశాయి. దీంతో పెట్రోల్ బంకుల వద్ద బారులు తీరారు. ఈ క్రమంలో కొన్ని బంకుల్లో నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. సీఎన్‌జీ వాహనదారులకు కూడా గ్యాస్ కంపెనీలు షాకిచ్చాయి. కిలో సీఎన్‌జీని రూ.2 చొప్పున పెంచాయి. ఆంధ్రప్రదేశ్‌లో పెట్రోల్‌పై రూ3.29, డీజిల్‌పై రూ.3.14, తెలంగాణలో పెట్రోల్, డీజిల్‌పై రూ.3 చొప్పున ఆయిల్ కంపెనీలు పెంచాయి. పెట్రోల్ ధరలు: దిల్లీలో రూ.97.77, కోల్‌కతాలో 108.74, ముంబయిలో 106.68 , చెన్నైలో 103.67 (?2.83)గా ఉండనున్నాయి. ఇక డీజిల్ ధరలు: దిల్లీలో 90.67, కోల్‌కతాలో 95.13, ముంబయి 93.14, చెన్నైలో 95.25గా ఉండనున్నాయి. దాంతో దేశంలోని ప్రధాన మెట్రో నగరాల్లో వీటి ధరలు మారాయి. పశ్చిమా సియాలో చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో ప్రపంచంలో ముడి చమురు ధరలు విపరీతం గా పెరిగాయి. దీంతో పెట్రోల్, డీజిల్ ధరలు పెంచాలని ఆయిలు కంపెనీలు నిర్ణయించాయి. ఈ ఏడాది మార్చి, ఏప్రిల్ మాసాల్లోనే పెట్రోల్, డీజిల్ ధరలు పెంచిన సంగతి తెలిసిందే.ఆంధ్రప్రదేశ్‌లో పెట్రోల్‌పై రూ.3.29, డీజిల్‌పై రూ.3.14పై పెంచాయి. తెలంగాణలో పెట్రోల్, డీజిల్‌పై రూ.3 చొప్పున ధరలు పెంచాయి.

# కర్ణాటకలో ఘోర రోడ్డు ప్రమాదం

**బెంగళూరు,మే 15 :** కర్ణాటకలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మునీరాబాద్ సమీపంలో బ్రిడ్జిపై వెళ్తున్న ట్రాక్టర్ అదుపుతప్పి కిందపడటంతో ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ప్రమాదంలో పలువురు తీవ్రంగా గాయపడగా, వారిలో 10 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ట్రాక్టర్‌లో ప్రయాణిస్తున్న వారు ఓ కార్యక్రమం ముగించుకుని తిరిగి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. బ్రిడ్జిపై మలుపు వద్ద డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో ట్రాక్టర్ కిందకు పడిపోయిందని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. అయితే లారీ ఢీకొట్టడంతో వంతెన పైనుంచి ట్రాక్టర్ కిందపడిందని కూడా అంటున్నారుజ ఈ ప్రమాదంలో ఏడాది చిన్నారి సహా ఆరుగురు దుర్మరణం పాలయ్యారు. మరో 10 మందికి గాయాలయ్యాయి. కొప్పల తాలూకా మునీరాబాద్ వద్ద వంతెనపై ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాదం జరిగే సమయానికి ట్రాక్టర్‌లో 16 మంది ఉన్నారు. మునీరాబాద్ సమీపంలోని హులిగమ్మ దర్శనానికి ట్రాక్టర్‌లో భక్తులు వెళుతుండగా వెనుక నుంచి వచ్చిన లారీ ఢీకొట్టింది. మృతులను సందూరు, కూడ్లిగి ప్రాంతానికి చెందిన వారిగా గుర్తించారు. ఘటనాస్థలాన్ని కొప్పల, విజయనగర ఎస్పీలు పరిశీలించారు.ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు, పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని సమీప ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. తీవ్రంగా గాయపడిన 10 మంది పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో మరణాల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ ప్రమాదానికి గల అసలు కారణాలపై విచారణ చేపట్టారు. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# తెలంగాణలో ఇప్పట్లో ఎన్నికలు లేవు

(మొదటి పేజీ తరువాయి)

బెంగాల్‌లో రాజకీయ సమీకరణలు మారాయన్నారు. గెలవాల్సిన పార్టీలు ఓడిపోయాయి. తెలంగాణలో వచ్చే రెండేళ్లలో ఎలాంటి ఎన్నికలు లేవు. ఎస్ఐఆర్‌ను హడావిడిగా చేయాల్సిన అవసరం లేదు. ఆ పక్రియను ఏడాదిన్నరపాటు జాగ్రత్తగా చేయాలని ఇసిని కోరామని వెల్లడించారు.జనగణన పక్రియ ఇప్పటికే జరుగుతోంది. జనగణనతో పాటే ఎస్ఐఆర్ నిర్వహిస్తే సిబ్బందిపై ఒత్తిడి పెరుగుతుంది. ఎస్ఐఆర్‌లో ఓటు తొలగిస్తే దరఖాస్తు చేసుకునే గడువు 3 నెలలకు పెంచాలన్నారు. ప్రత్యక్షంగా 3-4 సార్లు బీఎల్‌వోలు ప్రతి ఇంటికీ వెళ్లి ఓటు తనిఖీ చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఈసీని కలిసిన వారిలో మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్, చామల కిరణ్‌కుమార్‌రెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు ఉన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు

(మొదటి పేజీ తరువాయి)

శాఖ శుక్రవారం జీఓ ఆర్టీ నం.679 జారీ చేసింది. ఉద్యమంలో కొందరు ప్రాణత్యాగం చేయగా, మరికొందరు శారీరక వైకల్యానికి గురయ్యారు. పలువురిపై కేసులు నమోదై జైలు జీవితం గడిపిన నేపథ్యంలో, వారి సేవలను అధికారికంగా గుర్తించాలనే చాలాకాలంగా ఉన్న డిమాండ్‌పై ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. కమిటీకి ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె. కేశవరావు చైర్మన్‌గా వ్యవహరించనున్నారు. సభ్యులుగా మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, ఎమ్మెల్సీ విప్ అద్దంకి దయాకర్, మాజీ ఎమ్మెల్సీ ఎస్. రాములు నాయక్, మోతె శోభన్ రెడ్డి నియమితులయ్యారు.సాధారణ పరిపాలన శాఖ పొలిటికల్ సెక్రటరీ ఈ కమిటీకి కన్వీనర్‌గా ఉంటారు.తెలంగాణ ఉద్యమకారులను గుర్తించేందుకు ముందుగా స్పష్టమైన ప్రమాణాలను రూపొందించడం ఈ కమిటీ ప్రధాన బాధ్యత. ఆ ప్రమాణాల ఆధారంగా ఉద్యమకారుల జాబితాను సిద్ధం చేస్తుంది. అనంతరం వారికి ఎలాంటి గుర్తింపు, గౌరవం, సౌకర్యాలు కల్పించాలనే అంశాలపై ప్రభుత్వానికి సిఫారసులు చేస్తుంది. కమిటీ అవసరమైతే అధికారులను పిలిపించుకోవచ్చు. సమాచారం సేకరించవచ్చు. సమావేశాలు నిర్వహించవచ్చు. అవసరమైన ఇతర వ్యక్తులు, అధికారులను కూడా సంప్రదించవచ్చు. కమిటీ తన నివేదికను ప్రభుత్వానికి వీలైనంత త్వరగా సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు, కార్యదర్శులు కమిటీకి అవసరమైన సహకారం అందించాలని ప్రభుత్వం ఆదేశించింది.

# రజక సంఘం చైర్మన్ గా విజయ్‌కుమార్



**వార్తాపత్రిక, కుత్బుల్లాపూర్, మే 15:** రజక సంఘం తెలంగాణ చైర్మన్‌గా గురువారం బాధ్యతలు స్వీకరించిన దాసరి రాజు విజయ్‌కుమార్‌ను సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 276వ డివిజన్ నాయకులు ఘనంగా సత్కరించారు. డివిజన్ నాయకుడు పోచంపల్లి రమేష్‌బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విజయ్‌కుమార్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాటాడుతూ విజయ్‌కుమార్ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజాసేవలో ముందుండాలని ఆకాంక్షించారు. ఆయన నాయకత్వంలో రజక సంఘం మరింత బలోపేతమై అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పనివారి వివరాలు పోలీసులకు ఇవ్వాలి

**- సీఐ మన్మధకుమార్**




**చౌటుప్పల్, మే 15,(వార్త పత్రిక);** ఇళ్లలో పనులు చేసే మనుషులు, వాచ్‌మెన్‌లు, కేర్‌టేకర్లు వంటి వారి పూర్తి వివరాలను స్థానిక పోలీస్ స్టేషన్‌లో నమోదు చేయించాలని చౌటుప్పల్ సీఐ మన్మధకుమార్ సూచించారు .ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కొత్తగా పనిలోకి తీసుకునే వ్యక్తుల ఆధార్, ఫోన్ నంబర్ తదితర వివరాలు తప్పనిసరిగా సేకరించాలని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.డయల్ 100 లేదా 112కు ఫోన్ చేసి ఎప్పుడైనా సహాయం పొందవచ్చని సీఐ తెలిపారు. ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు

# నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను కలిసిన బోదాసు రవి



**వార్తాపత్రిక, కుత్బుల్లాపూర్, మే 15:** జాతీయ వడ్డెర సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు, కాప్రా సర్కిల్ బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు బోదాసు రవి నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశంను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రాంతంలోని పలు స్థానిక సమస్యలు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఎమ్మెల్యేతో చర్చించారు. ముఖ్యంగా మౌలిక వసతుల అభివృద్ధి, రహదారులు, తాగునీటి సమస్యలు, ప్రజా అవసరాలపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కేపీ...



**వార్తాపత్రిక, కుత్బుల్లాపూర్, మే 15:** ప్రతి ఒక్కరి జీవితంలోని చివరి మజిలీని గౌరవప్రదంగా నిర్వహించేలా వైకుంఠధామాల్లో అన్ని సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు.
చింతల్ డివిజన్ పరిధిలోని భగత్‌సింగ్ నగర్ వైకుంఠధామంలో చేపడుతున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనుల పురోగతిని తెలుసుకుని అధికారులకు పలు సూచనలు చేశారు.వైకుంఠధామాల్లో ప్రహరీ గోడలు, వాష్‌రూమ్‌లు, వాచ్‌మెన్ గదులు, దహనవాటికల అభివృద్ధి వంటి పనులను త్వరితగతిన పూర్తి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన అన్ని వసతులు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రషీదా మహమ్మద్ రఫీ, భగత్‌సింగ్ వైకుంఠధామం అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు దేగల కృష్ణమూర్తి, కార్యదర్శి రెక్కి ప్రేమ్‌కుమార్, నాయకులు విద్యాసాగర్, లక్ష్మారెడ్డి, సాగర్‌రావు, సత్యనారాయణ, సాంబయ్య, ఈకే శ్రీశైలం యాదవ్, సామ్రాట్, వరప్రసాద్, మురళి, మహిళా నాయకురాలు మెహరున్నిసా బేగం తదితరులు పాల్గొన్నారు.

# తండ్రి లేని నిరుపేద కుటుంబానికి కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి భరోసా



**చౌటుప్పల్, మే 15,(వార్త పత్రిక);** చౌటుప్పల్ మున్సిపాలిటీ 14వ వార్డుకు చెందిన పబ్బు శివ అనారోగ్యంతో మరణించారు, వారి కుటుంబానికి ఆర్థిక సా యం చేస్తానని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హామీ ఇచ్చారు.హామీ మేరకు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా 2 లక్ష రూపాయలు ఆర్థిక సహాయం చెక్కును మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో( లక్కారం ) చెక్కును బాధిత కుటుంబానికి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, ఉబ్బు వెంకటయ్య, చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్,మునుగోడు ఎన్నికల ఇన్చార్జ్ పబ్బు రాజు గౌడ్ చేతుల మీదగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు, కో ఆప్షన్ నెంబర్స్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు

# కొత్వాల్ గూడ లో అనుమానాస్పద మృతి దర్యాప్తు చేపట్టిన పోలీసులు



**వార్తాపత్రిక, రాజేంద్రనగర్, మే 15 :** శంషాబాద్ మండల పరిధిలోని కొత్వాల్ గూడ లో ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితి లో మృతి చెందిన సంఘటన కలకలం రేపింది, రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ పురపాలక పరిధిలో కొత్వాల్ గూడలో ఈకో పార్క్ సమీపంలో జ్ తపోస్ (32) అనే వ్యక్తి మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు, వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. తపోస్ నెల 13న పశ్చిమ బెంగాల్ నుంచి ఉపాధి కోసం నగరానికి వచ్చినట్టు తెలిసింది. కల్పతరువు ప్రెస్టేజ్ సిటీలో కార్మికుడిగా పనిచేయడానికి వచ్చినట్లు తోటి కార్మికులు వెల్లడించారు. ఇదిలా ఉండగా, తపోసుకు ఏడు నెలల క్రితమే ప్రేమ వివాహం జరిగినట్లు సమాచారం అయితే ఇతని మృతికి గల అసలు కారణాలు ఇంకా తెలియ రాలేదు. సమీపంలోని కొండపై నుంచి ప్రమాదవశాత్తు పడి మృతి చెందాడా? లేక హత్య జరిగిందా? అనే కోణాల్లో పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన ఆర్ జి ఐ ఏ పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టడం జరిగిందని పోలీసులు తెలిపారు.

# మల్లంపేట్‌లో అక్రమ లే అవుట్ల దందా.. నకిలీ అనుమతులపై వివాదం






**వార్తాపత్రిక, కుత్బుల్లాపూర్, మే 15:** మేడ్చల్ జిల్లా మల్లంపేట్ గ్రామ పరిధిలో అక్రమ లేఅవుట్లు, అనధికార విల్లా నిర్మాణాలు, నకిలీ రిజిస్ట్రేషన్లు, చట్టవిరుద్ధ భవన అనుమతుల వ్యవహారం తీవ్ర వివాదాస్పదంగా మారింది. హెచ్ఎండీఏ అనుమతులు లేకుండానే "జీఎల్ఎస్ కాలనీ" పేరుతో లేఅవుట్ అభివృద్ధి చేసి, నిబంధనలకు విరుద్ధంగా విల్లాలకు భవన అనుమతులు జారీ చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 170/1, 170/3, 170/4, 170/5లో అభివృద్ధి చేసిన లేఅవుట్‌కు హెచ్ఎండీఏ లేదా సంబంధిత అధికార సంస్థల నుంచి ఎటువంటి అనుమతులు లేవని సమాచారం. గ్రామపంచాయతీ, మున్సిపల్ రికార్డుల్లో కూడా ఆ లేఅవుట్‌కు సంబంధించిన ఆమోదం నమోదు కాలేదని తెలిసింది.

అయితే ఏ1, బీ1, సీ1, డీ1 పేర్లతో ప్లాట్ నంబర్లు సృష్టించి, నిబంధనలకు విరుద్ధంగా ఎనిమిది విల్లాలకు భవన అనుమతులు మంజూరు చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరో 16 విల్లాల దరఖాస్తులను "లోపాల పరిశీలన" కింద పెండింగ్‌లో ఉంచినట్లు సమాచారం. వీటిలో విజయలక్ష్మి పేరిట ఐదు దరఖాస్తులు ఉన్నట్లు తెలిసింది.

2025 డిసెంబర్‌లో అప్పటి మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్, జీహెచ్ఎంసీలో విలీనం జరగకముందే చట్టవిరుద్ధంగా అనుమతులు జారీ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. సంబంధిత సర్వే నంబర్లపై ఇప్పటికే వివాదాలు, కలెక్టర్ విచారణలు, పోలీసు కేసులు, రిజిస్ట్రేషన్ నిలిపివేత చర్యలు కొనసాగుతున్నప్పటికీ అనుమతులు ఎలా జారీ అయ్యాయన్న దానిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

సమాచార హక్కు చట్టం ద్వారా వెలుగులోకి వచ్చిన వివరాల ప్రకారం అనుమతి లేని లేఅవుట్‌లో సుమారు 200 విల్లాలు నిర్మించబడినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ భూమిలో సుమారు 35 విల్లాలు నిర్మించినట్లు ఆరోపణలు ఉన్నాయి. కట్టమైసమ్మ చెరువు పరిధిలో కూడా నిర్మాణాలు జరిగినట్లు సమాచారం. కొనుగోలు చేసిన విస్తీర్ణం కంటే అధిక భూమిని విక్రయించి రిజిస్ట్రేషన్లు చేసినట్లు రికార్డులు సూచిస్తున్నాయి.

ఈ వ్యవహారం మొత్తం జీహెచ్ఎంసీ చట్టం--1955, హెచ్ఎండీఏ నిబంధనల ఉల్లంఘనగా భావిస్తున్నామని ఆకుల సతీష్ తెలిపారు. అక్రమంగా జారీ చేసిన భవన అనుమతులను వెంటనే రద్దు చేయాలని, సంబంధిత అధికారులపై శాఖాపర, చట్టపర చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అక్రమ నిర్మాణాలను నిలిపివేసి బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు. ప్రభుత్వ భూములను రక్షించి ప్రజలను మోసపూరిత లావాదేవీల నుంచి కాపాడాలని ప్రభుత్వాన్ని, జీహెచ్ఎంసీ అధికారులను ఆకుల సతీష్ విజ్ఞప్తి చేశారు.

# కామ్రేడ్ మల్లెల. రామన్న మృతి సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీకి

- **ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా కి తీరని లోటు.**
- **సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపందా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి. టి యు సి ఐ జిల్లా నాయకులు మిట్టపల్లి. రాజేందర్**



**వార్తాపత్రిక: భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి) :** కామ్రేడ్ మల్లెల.రామన్న మృతి సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీకి, ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ కి తీరని లోటు అని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి, టి యు సి ఐ జిల్లా నాయకులు మిట్టపల్లి. రాజేందర్ అన్నారు. శుక్రవారం రామన్న మరణ వార్త తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి, మృతదేహాన్ని సందర్శించి, మృతదేహం పై ఎర్రగుడ్డ, మాస్ లైన్ జెండా కప్పి, పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామ్రేడ్ రామన్న పార్టీ కార్యక్రమాలలో, ట్రేడ్ యూనియన్ కార్య క్రమాలలో చురుకుగా పాల్గొంటూ మణుగూరు ప్రాంతంలో పార్టీ విస్తరణకు, ట్రేడ్ యూనియన్ విస్తరణకు కృషి చేస్తున్న సమయంలో అకస్మాత్తుగా ప్రమాదవశాత్తు మామిడి చెట్టు కొమ్మలు నరికే క్రమంలో ఇంటి రేకులపై నుండి క్రిందపడి మరణించడం బాధాకరమన్నారు. కామ్రేడ్ రామన్న మరణం వారి కుటుంబానికి,మణుగూరు ప్రాంత పార్టీకి, ట్రేడ్ యూనియన్ కి తీరని లోటు అన్నారు. కామ్రేడ్ రామన్న ఆశయ సాధన కోసం పార్టీ, ట్రేడ్ యూనియన్ కార్యకర్తలు కృషి చేయాలన్నారు. మణుగూరు ప్రాంతంలో పార్టీని, ట్రేడ్ యూనియన్ ను బలోపేతం చేయడమే కామ్రేడ్ రామన్నకు ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ, ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా నాయకులు పి.సజీవరెడ్డి, బత్తుల. వెంకటేశ్వర్లు, జల్లా. అశోక్, వి. జానయ్య, ఆర్. ప్రభాకర్, జే. యాకయ్య, సత్యనారాయణ, మబ్బు. రాములు, లక్ష్మణ్, అయోధ్య, మల్సూరు, భరత్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పంట మార్పిడితోనే అధిక నికరాదాయం

**- వెలిజెర్ల లో రైతుముంగిట్లో శాస్త్రవేత్తలు**






**వార్త పత్రిక షాద్ నగర్ మే15:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని ఫరూఖ్ నగర్ మండలం వెలిజెర్ల గ్రామంలో నిర్వహించడం అయినది. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ దామోదర్ రాజు, డాక్టర్ భారతి మాట్లాడుతూ పంటల మార్పిడి ద్వారానే రైతులకు అధిక నికరాదాయం పొందగలరని తద్వారా భూసార పరిరక్షణ వాతావరణ కాలుష్యం నివారణ సాధ్యమవుతుందని వివరించారు.
రైతులు తప్పకుండా మట్టి పరీక్షలు చేయించుకోవాలని ఆ మట్టి పరీక్షల ఫలితాలు ఆధారంగా భూమిలో ఉన్న పోషక లభ్యత తెలుసుకొని సేంద్రీయ ఎరువులతో పాటు సిఫారసు చేసిన రసాయనిక ఎరువులనే వాడాలని తద్వారా సాగు ఖర్చు తగ్గించుకోవాలని వివరించారు.పచ్చి రొట్టె పైర్లు, జీవన ఎరువుల వినియోగం పెంచుకొని యూరియా వాడకాన్ని తగ్గించాలని తద్వారా చీడపీడల ఉధృతిని తగ్గించుకోవచ్చని, భూసార పరిరక్షణ, వాతావరణ కాలుష్యనివారణ సాధ్యమవుతుందని వివరించారు. వ్యవసాయంలో రసాయనిక పురుగుమందుల వాడకం తగ్గించి సేంద్రీయ పద్ధతిలో సాగు చేయాలని తద్వారా నాణ్యమైన పంట దిగుబడులను మరియు అధిక మార్కెట్ ధరలు పొందాలని సూచించారు.భావితరాలకు నీటి కొరత లేకుండా ఇంకుడు గుంతలు ఫాం పాండ్లను నిర్మించుకోవాలని, సాగు నీటిని దుర్వినియోగం చేయకుండా నీటి ఉత్పాదకతను పెంచాలని, ఆరుతడి పద్ధతిలో వరిసాగు చేసి వాతావరణ కాలుష్యాన్ని తగ్గించాలని సూచించారు.అదేవిధంగా వరి పంటలో సిఫారసు చేసిన సన్నగింజ రకాలు తెలంగాణ సోనా కెఎన్ఎమ్ 1638,డబ్ల్యూ జి ఎల్ 962 వంటి అధిక దిగుబడినట్లు చీడపీడలు తట్టుకునే రకాలు సాగు చేసుకోవాలని నేరుగా వెదజల్లే విధానం మరియు ఆరుతడి పద్ధతిలో సాగు వంటి మేలైన యాజమాన్య విధానాలు పాటించాలని తెలిపారు. అంతేకాకుండా సాగునీటిని పొదుపుగా వాడుకోవాలని భావితరాలకు నీటి కొరత లేకుండా ఇంకుడు గుంతలు ఫాం పాండ్లను నిర్మించుకోవాలని రైతులకు వివరించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాబు నాయక్, ఉప సర్పంచ్ వెంకటేష్ యాదవ్ , మండల వ్యవసాయ అధికారి నిశాంత్ కుమార్ , ఏఈఓలు గోవర్ధన్, తేజ్ కుమార్, కార్యదర్శి యాదయ్య, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

# ప్రజల ప్రయాణ సౌకర్యార్థం తుగ్గలి నందు మార్కాపురం రైలును నిలపాలి

- **ఏడిఆర్ఎం కు వినతి పత్రాన్ని అందజేసిన బిజెపి నాయకులు నవీన్ రెడ్డి**






**తుగ్గలి మే 15(వార్త పత్రిక):-** ప్రజల ప్రయాణ సౌకర్యార్థం గుంతకల్ -- మార్కాపురం (57407), మార్కాపురం -- గుంతకల్ (57408) రైళ్ళను తుగ్గలి రైల్వే స్టేషన్ నందు నిలపాలని గుంతకల్ లోని డిఆర్ఎం కార్యాలయం నందు అడిషనల్ డివిజన్ రైల్వే మేనేజర్ బి.ఎస్ శివప్రసాద్ కు బతికున్న నియోజకవర్గ బిజెపి నాయకులు తుగ్గలి నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు నవీన్ రెడ్డి మాట్లాడుతూ తుగ్గలి రైల్వే స్టేషన్ సమీపంలో భారతదేశంలోనే ప్రసిద్ధి చెందిన జొన్నగిరి గోల్డ్ మైన్స్,అశోకుని శిలా శాసనాలు,ప్రసిద్ధిగాంచిన పెరవలి రంగనాథ స్వామి ఆలయం తోపాటు నియోజకవర్గ కేంద్రం పత్తికొండ కూడా దగ్గర్లోనే ఉందన్నారు.అలాగే పత్తికొండ, తుగ్గలి మండలాలు చెందిన విద్యార్థులు,ఉద్యోగులు,వ్యాపారులు, రైతులు ప్రతిరోజూ గుంతకల్,డోన్, నంద్యాల,శ్రీశైలం ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం తగిన రైలు సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. గుంతకల్ -- మార్కాపురం మధ్య నడుస్తున్న ప్యాసింజర్ రైలును తుగ్గలిలో ఆపితే వేలాది మందికి ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు.ప్రత్యేకంగా విద్యార్థులు విద్యాసంస్థలకు,చిన్న వ్యాపారులు వ్యాపార అవసరాలకు,రైతులు మార్కెట్ అవసరాలకు సులభంగా ప్రయాణించేందుకు ఈ హాల్ట్ ఎంతో దోహదపడుతుందని చెప్పారు.ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రైల్వే అధికారులు సానుకూలంగా స్పందించి వెంటనే హాల్ట్ మంజూరు చేయాలని కోరారు. తుగ్గలి రైల్వే స్టేషన్ నందు రైలు నిలపాలని రైల్వే జీఎం కూడా హైదరాబాద్ కు వెళ్లి వినతి పత్రం అందజేస్తామని ఆయన తెలియజేశారు.తుగ్గలి రైల్వే స్టేషన్ నందు మార్కాపురం రైలు ఆగేంత వరకు నిరంతరం పోరాడుతానని ఆయన విలేకరుల సమావేశంలో తెలియజేశారు.రైలు నిలుపుటకు వినతి పత్రం ఇవ్వడానికి తుగ్గలి గ్రామ ప్రజలు, రైతులు,ఆటో యూనియన్ నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చారని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా ఏడిఆర్ఎం శివప్రసాద్ మాట్లాడుతూ తుగ్గలిలో మార్కాపురం ప్యాసింజర్ రైలు ఆపేందుకు చర్యలు చేపడతాయని,తాము రైల్వే బోర్డుకు తుగ్గలి లో రైలును ఆపాలని ప్రతిపాదనలు పంపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు చక్రాల లక్ష్మన్న, మాజీ మండల అధ్యక్షుడు లక్ష్మణస్వామి,ఆటో యూనియన్ నాయకులు శేఖర్,కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ ప్రజలకు నీటి ఎద్దడి కలగకుండా పకడ్బందీ చర్యలు

**– అదనపు కలెక్టర్ భాస్కర్ రావు**





చౌటుప్పల్,మే 15,(వార్త పత్రిక );చౌటుప్పల్ మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) భాస్కర్ రావు అధ్యక్షతన అత్యవసర కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. గ్రంథాలయ వారోత్సవాల నేపథ్యంలో జరిగిన ఈ సమావేశంలో అదనపు కలెక్టర్, స్థానిక ఆర్‌డిఓతో కలిసి వార్డుల వారీగా తాగునీటి సమస్యలపై కౌన్సిలర్లతో సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. వేసవి దృష్ట్యా ప్రజలకు ఎటువంటి తాగునీటి ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత మున్సిపల్ యంత్రాంగంపై ఉందన్నారు. రాజకీయాలకు అతీతంగా అన్ని వార్డులలో సమానంగా నీటి సరఫరా జరిగేలా చూడాలని చైర్‌పర్సన్‌కు సూచించారు. నీటి ఎద్దడి తలెత్తకుండా కమిషనర్, ఏఈ మరియు క్షేత్రస్థాయిలోని వాటర్ మెన్లతో సమన్వయం చేసుకుంటూ ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అవసరమైతే ప్రైవేట్ బోర్ల లీజు,అదనపు ట్యాంకర్ల ఏర్పాటు: చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి మొగుదాల పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ చౌటుప్పల్ పట్టణంలో నీటి ఎద్దడిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఇప్పటికే అన్ని వార్డుల్లో సమృద్ధిగా నీరు ఉన్న బోర్లను గుర్తించామని తెలిపారు. అవసరమైన చోట ప్రైవేట్ బోర్లను లీజుకు తీసుకోవడం జరిగిందని, అదనంగా మరో 6 నీటి ట్యాంకర్లను కూడా లీజుకు తీసుకుని ప్రజలకు నీటి ఇబ్బంది లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్ మాట్లాడుతూ అదనపు కలెక్టర్ ఆదేశానుసారం ప్రజా ప్రతినిధుల సూచనలు సలహాలు తీసుకుంటూ ప్రజలకు నీటి కొరత లేకుండా మా టెక్నికల్ టీం, వాటర్ మెన్ లతో సమన్వయం చేసుకుంటూ పనిచేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్,వార్డు కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, ఆర్ఓ అంజయ్య, ఏఈ నితీష్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ రఘుపతి, టీడబ్ల్యూఐ సంతోష్ కుమార్, వాటర్ మెన్లు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

# జిఎంఆర్ ఏరో టెక్నిక్ గోయింగ్ డిఫెన్స్ ఇండియా

- **పి- 8 ఐ ఫేజ్ 56 హెవీ మెయింటెనెన్స్ చారిత్రాత్మక ఒప్పందం**
- **జిఎంఆర్ ఏరో టెక్నిక్ ఇది ఒక కీలకమైలురాయి**
- **జిఎంఆర్ ఎరో టెక్నిక్ అధ్యక్షుడు అశోక్ గోపీనాథ్**




వార్తా పత్రిక , రాజేంద్రనగర్, మే 15 : జిఎంఆర్ ఏరో టెక్నిక్ గోయింగ్ డిఫెన్స్ ఇండియా మధ్య పి 8 ఐ పేజ్ 56 హెవీ మెయింటెనెన్స్ కోసం చారిత్రక ఒప్పందం జరిగిందని జిఎంఆర్ ఏరోటెక్నిక్ అధ్యక్షుడు అశోక్ గోపినాథ్ తెలిపారు. ఈ సందర్భంగా అశోక్ గోపీనాథ్ మాట్లాడుతూ భారతదేశాన్ని గ్లోబల్ డిఫెన్స్ ఎమ్మార్వో హబ్ గా తీర్చిదిద్దే దీర్ఘకాలిక దృష్టికి అనుగుణంగా ఫ్రంట్ లైన్ రక్షణ విమాన వేదికకు వ్యూహాత్మక భాగస్వామ్యం ఇది అన్నారు. భారతదేశంలోని ప్రముఖ విమాన నిర్వహణ మెయింటినెన్స్, రిపేర్ అండ్ ఓవర్ హాల్ సేవల సంస్థ అయిన జిఎంఆర్ ఏరో టెక్నిక్ బోయింగ్ డిఫెన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ తో కలిసి పి 8 ఐ పర్యవేక్షణ విమానాల కోసం 56 హెవీ మెయింటెనెన్స్ చెక్స్ నిర్వహించేందుకు ఒప్పందం కుదుర్చుకున్న అని తెలిపారు. ఈ ఒప్పందం ప్రకారం హైదరాబాదులోని జిఎంఆర్ ఏరోస్పేస్ పార్క్ ఎస్సీ జెడ్ లో ఉన్న అత్యాధునిక ఎం ఆర్ ఓ సౌకర్యం లో బోయిన్ పి 8 విమానాలకు ఫేస్ 56 హెవీ మెయింటినెన్స్ చెక్స్ నిర్వహించనున్నారని తెలిపారు. ఈ నిర్వహణలో నిర్మాణాత్మక అప్ రేట్లు సమగ్ర తనిఖీలు పెయింటింగ్ సిస్టం అప్డేట్లు, ఉంటాయని బోయింగ్ రక్షణ విమానాయన నిర్వహణ ప్రమాణాలకు, క్లిష్టమైన సైనిక విమానాలు నిర్వహణ పరీక్షలలో జిఎంఆర్ ఎరో టెక్నికు విశ్వసనీయ భాగస్వామిగా నిలబడుతుందని తెలిపారు. బోయిన్ కు అత్యంత ముఖ్యమైన అంశం పి 8 విమానాల కోసం ఫేస్ 56 హెవీ మెయింటెనెన్స్ చెక్స్ నిర్వహణలో టెక్నిక్ తో మా భాగస్వామ్యం భారతదేశ ఎంఆర్ఓ ఏకో సిస్టం నిబద్ధతను ప్రతిబింబిస్తుందని బోయింగ్ డిఫెన్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ నిఖిల్ జోష్ తెలిపారు. దేశి ఎరోస్పేస్ రక్షణ సామర్థ్యాలను అభివృద్ధి చేయడంపై మా దీర్ఘ కాలిక దృష్టిని ఈ భాగస్వామ్య మరింత బలోపేతం చేస్తుందని, సేవలు నిర్వహణ తయారీ పరిశోధన అభివృద్ధి కోసం ప్రతిభా వికాసం వంటి రంగాల్లో భారతదేశంలో పెట్టుబడులను మరింత విస్తరిస్తుంది అని తెలిపారు. బోయింగ్ పి8 ఒక దీర్ఘ శ్రేణి సముద్ర పర్యవేక్షణ, రికానైన్స్ విమానం, ఇది యాంటీ సమ్మరన్స్ వా ర్ ఫెయిర్, యాంటీ వర్సెస్ వార్ ఫైర్ ఇంటలిజెన్స్ సర్వే లైన్స్ రికనెన్స్ మిషన్ల కోసం రూపొందించబడిందని తెలిపారు. భారత నౌకాదడానికి ఇది కీలక ఆస్తిగా ఉండి భారత సముద్ర భద్రతను కాపాడటంలో మిషన్ సిద్ధతను నిర్ధారించడంలో అత్యధిక సామర్థ్యాలను అందిస్తుందని తెలిపారు. ప్రస్తుతం భ ారత నౌకాదళం 12 పి 8 విమానాలను నిర్వహిస్తోంది అని, ఇది తమిళనాడులోని ఐఎన్ఎస్ రాజాలి గోవాలోని ఐఎన్ఏ హంస స్థావరాల్లో స్వ డ్రన్లలో వినియోగంలో ఉన్నాయని తెలిపారు.

# బండి భగీరథును వెంటనే అరెస్టు చేయాలి

- **విచారణ పేరుతో జాప్యం చేస్తున్న ప్రభుత్వం**
- **సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు**




వార్తా పత్రిక , రాజేంద్రనగర్, మే 15 : బండి భగీరథను వెంటనే అరెస్టు చేయాలని, విచారణ పేరుతో ప్రభుత్వం జాప్యం చేస్తుందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు ఆగ్రహం వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ పురపాలక పరిధిలో గురువారం సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు మీడియా సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కుమారుడు బండి భగీరథ 17 ఏళ్ల మైనర్ బాలికపై అత్యాచార ప్రయత్నం చేసిన ఆరోపణలపై ఫోక్సో కేస్ ఎదురుకుంటున్న భగీరథను తక్షణమే అరెస్టు చేయాలని కఠినంగా శిక్షించాలని సిపిఐ రాష్ట్ర నాయకుడు పానుగంటి పర్వతాలు డిమాండ్ చేశారు.తండ్రి కేంద్ర హోం సహాయ మంత్రి కావడంతో అధికారాన్ని అడ్డం పెట్టుకొని భగీరథ చేసే నేరాలు అన్ని ఇన్ని కావు అని గతంలో ఎన్నో దుర్ఘటనలో బండి భగీరథ నేరస్తుడని అన్నారు.ఆనాటి నుండి భగీరథ ప్రవర్తనలో ఎలాంటి మార్పు లేదని ఆయన తెలిపారు.17 ఏళ్ల మైనర్ బాలికను ప్రేమ పేరుతో మోసగించే అత్యాచార ప్రయత్నం చేయడం దుర్మార్గమని ఇలాంటి నిందితులను సమాజం క్షమించకూడదని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. కొడుకు చేసిన నేరాన్ని కప్పిపుచ్చుకోవడానికి తండ్రి బండి సంజయ్ తాను కేంద్ర మంత్రిని అని మరిచిపోయి వివిధ సభలలో ప్రశ్నించిన వాళ్లను బెదిరించే పద్ధతిలో మాట్లాడటం హేయమైన చర్య అని ఆయన అన్నారు. తండ్రిగా ఫెయిల్ అయిన బండి సంజయ్ కనీసం మంత్రిగా నైనా చట్టాలను ప్రజాస్వామ్యాన్ని గౌరవించి తన కొడుకు తప్పును అర్థం చేసుకొని పోలీసులకు పట్టించే బాధ్యత నుండి వైదొలిగి కొడుకును కాపాడడానికి తన మంత్రి పదవిని అడ్డం పెట్టుకొని రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతున్నాడని ఆయన విమర్శించారు. ఈ కేసును కప్పిపుచ్చుకోవడానికి జైశ్రీరామ్ జై హనుమంతు అని నినాదాలు చేస్తూ యువతను ఈ కేసు పై ఆలోచన చేయకుండా చేయడానికి బండి సంజయ్ ప్రయత్నం చేయడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు.బిజెపికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా బండి సంజయ్ ని మంత్రివర్గం నుండి తప్పించి పార్టీ పరువు కాపాడుకోవాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యుడు ఆర్ యాదగిరి, మండల కార్యదర్శి నర్రగిరి పాల్గొన్నారు

# జన గణన గృహ జాబితా ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు లేకుండా చూడాలి

- **సర్వేలో సేకరించే సమాచారం కచ్చితంగా నమోదు చేయాలి**
- **రంగారెడ్డి జిల్లా కందుకూర్ మండలంలో జన గణన -- 2027**
- **ఇంటింటి సర్వే ప్రక్రియను పరిశీలించిన**
- **జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి**



వార్తా పత్రిక , రాజేంద్రనగర్, మే 15 : జన గణన -- 2027 లో భాగంగా గురువారం రంగారెడ్డి జిల్లా కందుకూర్ మండలంలో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ఇంటింటి సర్వే నిర్వహణ, వివరాల నమోదు, డేటా సేకరణ ప్రక్రియలను కలెక్టర్ సి నారాయణ రెడ్డి పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఎన్యుమరేటర్లు ఇండ్ల గణన ప్రక్రియను నిబంధనలకు అనుగుణంగా సమర్థవంతంగా నిర్వహించాలని, ఎన్యుమరేటర్లు తమకు కేటాయించిన ఇండ్ల జాబితా బ్లాక్ లలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలని తెలిపారు. జనగణన గృహ జాబితా ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు లేకుండా జాగ్రత్త వహించాలని, ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను పూర్తిస్థాయిలో నమోదు చేయాలని తెలిపారు. సర్వే ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ప్రతి ఇంటిని కవర్ చేయాలని, ఎన్యుమరేటర్లు తమకు కేటాయించిన ఇండ్ల జాబితా బ్లాక్ లలో ఏ ఒక్క కుటుంబం మిగలకుండా అన్ని కుటుంబాల వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. సర్వేలో సేకరించే సమాచారం ఖచ్చితంగా నమోదు చేయాలని, డిజిటల్ ఎంట్రీలను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ఫీల్డ్ స్థాయిలో పని చేస్తున్న సిబ్బంది ప్రజలకు జనగణన ప్రాధాన్యతను వివరించి ప్రజల సహకారం పొందాలని తెలిపారు.ఇంటింటి సర్వే ప్రక్రియను అధికారులు నిర్దేశిత గడువులోపు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎన్యుమరేటర్లు సర్వే చేస్తున్న ఇంటిని దగ్గరుండి కల ెక్టర్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో కందుకూర్ ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, కందుకూర్ తహశీల్దార్, ఎంపిడిఓ, సంబంధిత శా ఖల అధికారులు, సర్వే సిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు నియోజకవర్గ ప్రథమ ర్యాంకర్ ను అభినందించిన ఎమ్మెల్యే

- **పదవ తరగతి ఫలితాల్లో ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే**
- **గాంధీజీ విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**



చందూరు వార్త పత్రిక మే 15 : చందూరు: ఇటీవల ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో చందూరు మున్సిపాలిటీ కి చెందిన గాంధీజీ విద్యాసంస్థల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి 588 /600 మార్కులతో కారింగు దీక్షిత మునుగోడు నియోజకవర్గం మొదటి ర్యాంకును సాధించినందులకు గాను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి శాలువా కప్పి, పుష్పగుచ్ఛమును అందించి ఘనంగా సన్మానించి, అభినందించారు. అలాగే 580 మార్కులు సాధించిన శిరంశెట్టి అక్షరను, 579 మార్కులు సాధించిన కందుల దివ్యను, 575 మార్కులు సాధించిన తుమ్మల జయశ్రీని, 573 మార్కులు సాధించిన ఆలేటి శిరీషను, 572 మార్కులు సాధించిన భూతరాజు ఐశ్వర్యను, 571 మార్కులు సాధించిన నారాబోయిన కుమార స్వామిలందరిని అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ గాంధీజీ విద్యాసంస్థలు గత సంవత్సరం 590 మార్కులతో జిల్లా మొదటి ర్యాంకులు సాధించి, మళ్లీ ఈ సంవత్సరం కూడా 588 మార్కులను సాధించి మునుగోడు నియోజకవర్గం లో మొదటి స్థానంలో ఉండడం గర్వకారణం అని అన్నారు. విద్యార్థులందరూ బాగా కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని, పుట్టిన ఊరుకు, కన్న తల్లిదండ్రులకు, చదివిన పాఠశాలకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. విద్యార్థులకు ఉత్తమ విద్యను అందిస్తున్న గాంధీజీ విద్యాసంస్థల యాజమాన్యంను, ఉపాధ్యాయ బృందంను అభినందించారు.

ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, కర్నాటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు సెంటర్లో రైతులు వివిధ సమస్యలు



వార్తాపత్రిక,,,15/5/2026/నారాయణపేట జిల్లా : భారతీయ కిసాన్ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కలెక్టర్ ఏవో గారికి ప్రభుత్వం ఏర్పాటుచేసిన వరి కొనుగోలు సెంటర్లో రైతులు వివిధ సమస్యలు ఎదుర్కొంటున్న సందర్భంలో కలెక్టరేట్ ఏవో గారి దృష్టికి వినతి పత్రం ద్వారా తెలపడం జరిగినది ముఖ్యంగా నారాయణపేట జిల్లాలో కొనుగోలు సెంటర్లలో హమాలి చార్జీలు ఒక్కో సెంటర్లో ఒక్కో విధంగా కోస్గిలో బస్తాకి 20 రూపాయలు హమాలి తీసుకుంటున్నారు అలాగే కిలో 50 గ్రాములు తరుగు రైతుల దగ్గర తీసుకుంటున్నారు సెంటర్లో తూకాలు అయిన తర్వాత రైతులకు బిల్ ఇవ్వడం లేదు అలాగే బిల్ చేయడం లో ఆలస్యం జరుగుతున్నది కావున అన్ని సెంటర్లో హమాలీ చార్జీలు ఒకే విధంగా ఉండాలని 650 గ్రాములు మాత్రమే తరుగు తీయాలని రైతంగపరంగా భారతీయ కిసాన్ సంఘం కలెక్టర్ ఏవో దృష్టికి తీసుకుపోవడం జరిగినది అలాగే ఇట్టి విషయాన్ని పౌర సరఫరాల శాఖ డివిస్ఓ గారి దృష్టికి తీసుకుపోవడం జరిగినది డీఎస్ఓ గారు స్పందించి సెంటర్ వాళ్లకు రైతులను ఇబ్బంది కాకుండా చూడాలని తెలపడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నవారు వెంకోబా బికేస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా కార్యదర్శి అనంతరెడ్డి, జిల్లా సహా కార్యదర్శులు ప్రభు మిస్కిన్, మరియు మహిపాల్ రెడ్డి, జిల్లా కోశాధికారి రంగారెడ్డి,పట్టణ అధ్యక్షులు ఆకుల వెంకటప్ప, నారాయణపేట మండల ఉపాధ్యక్షులు ఈరప్ప, పగిడి మారి గ్రామ అధ్యక్షులు నాగార్జున, ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, కోస్గి మండల అధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొనడం జరిగినది

# గుమ్మనూరు నారాయణ జన్మదిన వేడుకల్లో తన అనుచరులతో పాల్గొన్న తుగ్గలి నవీన్ రెడ్డి



తుగ్గలి మే 15(వార్తాపత్రిక):- గుంతకల్ పట్టణంలో ఆలూరు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్,ప్రముఖ నాయకుడు గుమ్మనూరు నారాయణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమంలో పత్తికొండ నియోజకవర్గ బీజేపీ నాయకుడు తుగ్గలి నవీన్ రెడ్డి తన అనుచరులతో కలిసి ఘనంగా పాల్గొని గుమ్మనూరు నారాయణకు పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా తుగ్గలి నవీన్ రెడ్డి మాట్లాడుతూ, గుమ్మనూరు నారాయణ గారు ప్రజలతో సన్నిహితంగా మెలుగుతూ సేవా కార్యక్రమాలలో ఎప్పుడూ ముందుంటారని కొనియాడారు.ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వాక్ ఫర్ వాటర్ కార్యక్రమంలో గాలి బిందెలతో నిరసన ముఖ్య అతిథిగా పాల్గొన్న కార్తీక్ రెడ్డి






వార్తాపత్రిక గండిపేట్: శుక్రవారం కిస్మత్పూర్ చౌరస్తా నుండి వాక్ ఫర్ వార్డ్ వాటర్ కార్యక్రమంలో భాగంగా పాదయాత్ర ప్రారంభించి సు మారు మూడు కిలోమీటర్ల మేర పాదయాత్రగా బయలుదేరి మార్గమధ్యలో ఉన్నటువంటి అపార్ట్మెంట్ వాసులతో, నీటి సమస్య గురించి, మాట్లాడుతూ వచ్చారు, కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ, బండ్లగూడ జాగిర్లో 40,000 పైచిలుకు, కలెక్షన్లు ఉన్నప్పటికీ, అధికారుల దగ్గర లెక్కలు లేవు, పదిహేను వేలు మాత్రమే ఉన్నాయని, వాటి వరకే నీళ్లు అందించడం జరుగ ుతుందని అనడం ఆశాస్త్రదమని అన్నారు, హిమాయత్ సాగర్, గండిపేట్, తలమీదనే రెండు చెరువులు పెట్టుకొని బండ్లగూడ ప్రాంతంలో నీరు అందించకపోవడం చాలా సిగ్గుచేటు అనా ్న రు, ఈ కార్యక్రమంలో మాజీ మండల చైర్మన్ స్వామి గౌడ్, బండ్లగూడ జాగిర్, బిఆర్ఎస్ పార్టీ అధ్య క్షులు, నాగరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్, మంద రవీందర్ రెడ్డి, బాజీ మేయర్ లతా ప్రేమ్ గౌడ్, నాయకులు, తలారి పాండు, మన్నె నవీన్, రాముడు యాదవ్, శాంతి నాయక్, బైరా యి గూడ నరేష్, పెంటయ్య, 22 డివిజన్లో, బిఆర్ఎస్ అధ్యక్షులు, మహిళలు, గ్రామస్తులు కార్తీక్ రెడ్డి తో పాటు నడుచుకుంటూ బండ్లగూడ చౌరస్తా వరకు పెద్ద ఎత్తున టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిటీ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషిని కలిసిన చిలకమర్రి నరసింహ

**– ఘనంగా సన్మానించి పుష్పగుచ్చాలు అందజేత**



వార్తాపత్రిక, రాజేంద్రనగర్, మే 15 : ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషిని తెల ంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు చిలకమర్రి నరసింహ మర్యాదప ూర్వకంగా కలిశారు. శుక్రవారం నాడు సిటీ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి ని శుక్రవారం ఛాంబర్ లో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు చిలకమర్రి నరసింహ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# సులానగర్ పరిసరాల్లో పట్టపగలే యథేచ్ఛగా అక్రమ మట్టి తవ్వకాలు

**-అధికారుల అండదండలతోనే వ్యాపారం సాగుతోందని గ్రామస్తుల ఆగ్రహం**

**-ఓవర్‌స్పీడ్ ట్రాక్టర్లతో ప్రజల్లో భయాందోళనలు**



వార్తాపత్రిక:టేకులపల్లి,మే 15 :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలో అక్రమ మట్టి తవ్వకాలు,రవాణా విపరీతంగా పెరిగిపోయాయని,అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానిక గ్రామస్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మండలంలోని సులానగర్,టేకు లపల్లి, ఆంజనేయపాలెం,కుంటల్లా,బొమ్మనపల్లి పంచాయతీల పరిది లోని గుట్టలు,చెరువులు,కుంటలు,అలాగే పట్టా భూముల నుంచి రాత్రి పగలు తేడా లేకుండా భారీ ఎత్తున మట్టి తవ్వకాలు జరుపుతున్నట్లు స్థానికులు ఆరోపిసు_న్నారు.ముఖ్యంగా సులానగర్ సమీప ప్రాంతాల్లో నిత్యం వందలాది ట్రాక్టర్ల ద్వారా మట్టి రవాణా సాగుతోంది.మట్టి లోడ్‌తో వెళ్తున్న ట్రాక్టర్లు గ్రామాల్లో విపరీతమైన వేగంతో దూసుకెళ్తుండటంతో నిత్యం ప్రమాదాలు పొంచి ఉన్నాయని,రోడ్లపై నడవడానికే ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని స్థానికులు పేర్కొన్నారు .ఇందిరమ్మ ఇండ్లు,ఇతర నిర్మాణ అవసరాల పేరుతో ఒక్కో ట్రాక్టర్ మట్టికి ?700 నుండి ?800 వరకు అక్రమంగా వసూలు చేస్తున్నట్లు సమాచారం.ఎలాంటి అనుమతులు లేకుండా సాగుతున్న ఈ వ్యవహారం వల్ల ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతోంది.ఈ అక్రమ తవ్వకాల వల్ల స్థానిక చెరువుల ఉనికి దెబ్బతినడమే కాకుండా,భవిష్యత్తులో భూగర్భ జలాల మట్టం ఘోరంగా పడిపోయే ప్రమాదం ఉందని పర్యావరణ ప్రేమికులు హెచ్చరిస్తున్నారు.స్థానిక ప్రజాప్రతినిధులు,కొందరు అధికారుల అండదండలతోనే అక్రమార్కులు ఈ దందా సాగిస్తున్నారని గ్రామస్తులు బహిరంగంగానే మండిపడుతున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు ప్రత్యేక బృందాలతో తనిఖీలు చేపట్టి,ఈ అక్రమ రవాణాను అరికట్టాలని డిమాండ్ చేస్తున్నారు.ఈ విషయమై టేకులపల్లి తహసిల్దార్‌ను వివరణ కోరగా...మండలంలో మట్టి రవాణాకు సంబంధించి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని స్పష్టం చేశారు.సులానగర్ మరియు ఇతర ప్రాంతాల్లో అక్రమంగా మట్టి తవ్వకాలు,రవాణా జరుగుతున్నట్లు తేలితే విచారణ జరిపి,బాధ్యులపై చట్టపరంగా అత్యంత కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# బడిబాటను విజయవంతం చేద్దాం..ప్రభుత్వ బడుల గొప్పతనాన్ని చాటిచెపుదాం:బాణోత్ లక్ష్మా పిలుపు



వార్తాపత్రిక:టేకులపల్లి,మే 15 :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన'బడిబాట'కార్యక్రమాన్ని ప్రతీ గ్రామం,బస్తీ,పట్టణంలో విజయవంతం చేయాలని తెలంగాణ దివ్యాంగ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి బాణోత్ లక్ష్మా పిలుపునిచ్చారు.టేకులపల్లి మండల కేంద్రంలోని వాగొడ్డు తండ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడారు.ఆచార్య జయశంకర్ ఆశయాలకు అనుగుణంగా పాఠశాల వయస్సు గల ప్రతీ బాలబాలికను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని ఆయన కోరారు."విద్య అనేది ప్రతి చిన్నారి హక్కు,దీనిని సమాజంలోని ప్రతి ఒక్కరూ గుర్తించాలి"అని ఆయన పేర్కొన్నారు.ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలు నాణ్యమైన విద్యకు కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తున్నాయని,ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా ప్రభుత్వం అనేక సౌకర్యాలు కల్పిస్తోందని లక్ష్మా వివరించారు.ప్రభుత్వ బడులలో ఉన్న ముఖ్యమైన వసతులు విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు,నోట్ పుస్తకాలు, మరియు రెండు జతల యూనిఫాంల పంపిణీ.ప్రతిరోజూ సన్నబియ్యంతో రుచికరమైన మధ్యాహ్న భోజనంతో పాటు, వారానికి మూడు రోజులు కోడిగుడ్లు,రాగిజావ అందిస్తున్నారు.ఎంతో అనుభవం,అర్హత కలిగిన ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెడుతూ,ఇంగ్లీష్ మీడియం మరియు ఆధునిక డిజిటల్ పద్ధతుల్లో బోధన అందిస్తున్నారు.చదువులో వెనుకబడిన పిల్లల కోసం ప్రత్యేక తరగతులు,విశాలమైన క్రీడా మైదానాలు,ఉచిత ఆరోగ్య పరీక్షలు,గ్రంథాలయాలు మరియు ఎస్సీ,ఎస్టీ,బీసీ విద్యార్థులకు ప్రభుత్వ స్కాలర్‌షిప్‌లు అందుతున్నాయి.ప్రభుత్వ బడుల గొప్పతనాన్ని చాటిచెప్తూ,ప్రతీ ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించేలా అవగాహన కల్పించాలన్నారు.ఈ బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఉపాధ్యాయులు,గ్రామ పెద్దలు,ప్రజాప్రతినిధులు,తల్లిదండ్రులు మరియు పూర్వ విద్యార్థులు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని బాణోత్ లక్ష్మా పిలుపునిచ్చారు.

# సామాన్యుడిపై భారం:కూలి డబ్బులు ఇంధనానికే...ద్రవ్యోల్బణ కోరల్లో దేశ ఆర్థిక వ్యవస్థ

**-లీటరు పెట్రోల్,డీజిల్‌పై ఒకేసారి రూ.3.40 వరకు పెరిగిన ధరలు**

**-రవాణా ఖర్చులు పెరిగి నిత్యావసరాలు,కూరగాయల ధరలు ఆకాశానికి**

**-రెక్కాడితే గాని డొక్కాడని పేద ప్రజల బతుకులు అస్తవ్యస్తం**



వార్తాపత్రిక:టేకులపల్లి,మే 15 :నిత్యం పెరుగుతున్న ధరలతో సతమతమవుతున్న సామాన్య,మధ్యతరగతి ప్రజలపై చమురు సంస్థలు మరో భారీ గుదిబండను మోపాయి.అంతర్జాతీయ మార్కెట్ హెచ్చుతగ్గుల నెపంతో దేశవ్యాప్తంగా పెట్రోల్,డీజిల్ ధరలను భారీగా పెంచారు.ఈ పెరిగిన ధరలు ఈరోజు ఉదయం నుంచే అమలులోకి రావడంతో వినియోగదారులు లబోదిబోమంటున్నారు.కేంద్ర ప్రభుత్వం బేసిక్ ధరను లీటరుకు రూ.3 పెంచినప్పటికీ,రాష్ట్రంలో స్థానిక పన్నులు (వ్యాట్)తోడవడంతో టేకులపల్లి మండల పరిధిలో లీటర్ పెట్రోల్ ధర దాదాపు రూ.111.53కి,డీజిల్ ధర రూ.99.80కి చేరి సామాన్యుడికి చుక్కలు చూపిస్తున్నాయి.ఇంధన ధరల పెంపు కేవలం వాహనదారుల సమస్య మాత్రమే కాదు,ఇది దేశ ఆర్థిక వ్యవస్థను కుదిపేసే అంశం.మనదేశంలో సరుకు రవాణా అంతా డీజిల్ వాహనాల పైనే ఆధారపడి ఉంది.తాజా పెంపుతో లారీ రవాణా ఛార్జీలు తక్షణమే 10 శాతం పెరిగే అవకాశం ఉందని రవాణా రంగానికి చెందిన నిపుణులు హెచ్చరిస్తున్నారు.రవాణా ఖర్చులు పెరిగితే ఆ ప్రభావం నేరుగా మార్కెట్లోని బియ్యం,పప్పుధాన్యాలు,వంటనూనెలు,కూరగాయల ధరలపై పడుతుంది.దీనివల్ల దేశంలో 'కాస్ట్-పుష్ ద్రవ్యోల్బణం'(వస్తువుల ఉత్పత్తి వ్యయం పెరగడం వల్ల వచ్చే ధరల పెరుగుదల)ఏర్పడి,రూపాయి విలువ మరింత పడిపోయే ప్రమాదం ఉందని ఆర్థిక నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పెద్ద పెద్ద ఆర్థిక సమీక్షలు ఎలా ఉన్నా,క్షేత్రస్థాయిలో రెక్కాడితే గాని డొక్కాడని పేద ప్రజల పరిస్థితి ఈ నిర్ణయంతో అత్యంత దయనీయంగా మారుతుంది.గ్రామీణ ప్రాంతాల నుండి రోజువారీ పనుల కోసం పట్టణాలకు వెళ్లే కూలీలు,భవన నిర్మాణ కార్మికులు ఎక్కువగా టూ-వీలర్ల పైనే ఆధారపడతారు. రోజుకు రూ.400 సంపాదించే కూలీ,ఇప్పుడు పెట్రోల్ కోసమే రూ.111.53 కి పైగా ఖర్చు చేయాల్సి వస్తోంది.అంటే కూలి డబ్బుల్లో ప్రయాణానికే పోతుండటంతో పిల్లల చదువులు,ఆరోగ్యానికి పైసలు మిగలడం లేదని పేదలు కన్నీరు మున్నీరవుతారు.మరోవైపు గ్రామీణ రవాణాకు దిక్కైన ఆటో డ్రైవర్ల పరిస్థితి మరింత ఘోరంగా తయారు.డీజిల్ ధర పెరిగినా ప్రయాణికులు ఛార్జీలు పెంచనివ్వడం లేదని,రోజువారీ ఖర్చులు పోను చేతిలో ఒక్క రూపాయి కూడా మిగలడం లేదని ఆటో కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సాగు సీజన్ ప్రారంభం కానున్న తరుణంలో ట్రాక్టర్ల దున్నకం ఖర్చులు కూడా పెరిగి రైతులపై అదనపు పెట్టుబడి భారం పడనుంది.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు నెపం నెట్టుకోకుండా,తక్షణమే స్పందించి ఎక్సైజ్ సుంకాలు ,స్థానిక పన్నులను తగ్గించి సామాన్య ప్రజలకు,రవాణా రంగానికి ఉపశమనం కలిగించాలని టేకులపల్లి మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# హీమోఫీలియా అంటే ఏమిటి.. ఎవరికి వస్తుంది.. ఎలాంటి చికిత్సలు చేస్తారు..?



హీమోఫీలియా అనేది అరుదుగా కనిపించే వారసత్వ రక్తస్రావ వ్యాధి. ఈ వ్యాధిలో రక్తం గడ్డకట్టే సామర్థ్యం తగ్గిపోవడంతో చిన్న గాయాలకే ఎక్కువసేపు రక్తస్రావం జరుగుతుంది. కొన్ని సందర్భాల్లో ఎలాంటి గాయం లేకుండానే అంతర్గత రక్తస్రావం కూడా సంభవిస్తుంది. సరైన సమయంలో చికిత్స అందకపోతే ఇది జీవితాంతం శారీరక ఇబ్బందులకు దారితీయొచ్చని నిపుణులు చెబుతున్నారు. అయితే ప్రస్తుతం వైద్య రంగంలో వచ్చిన పురోగతితో హీమోఫీలియాను నియంత్రించ గలుగుతున్నారని పేర్కొంటున్నారు. హీమోఫీలియాలో ప్రధానంగా రక్తం గడ్డకట్టేందుకు అవసరమైన క్లాటింగ్ ఫ్యాక్టర్లు తక్కువగా ఉంటాయి. హీమోఫీలియా ఫ్యాక్టర్ లోపం ఉండగా, హీమోఫీలియా దీలో ఫ్యాక్టర్ లోపం కనిపిస్తుంది. ఈ కారణంగా చిన్న గాయాలకే అధిక రక్తస్రావం జరుగుతుంది. అలాగే కీళ్లు, కండరాల్లో అంతర్గత రక్తస్రావం జరిగితే దీర్ఘకాలికంగా కీళ్ల నష్టం, నొప్పులు, కదలికల సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని చెబుతున్నారు.

చిన్న వయస్సులోనే కనిపించే లక్షణాలు..ఈ వ్యాధి తీవ్రత క్లాటింగ్ ఫ్యాక్టర్ లోపం స్థాయిపై ఆధారపడి ఉంటుంది. కొందరిలో శస్త్రచికిత్స లేదా గాయం తర్వాత మాత్రమే సమస్య బయటపడితే, మరికొందరిలో చిన్న వయస్సులోనే లక్షణాలు కనిపిస్తాయి. తరచూ ముక్కు నుంచి రక్తస్రావం, తేలికగా గాయాల మచ్చలు రావడం, చిన్న గాయాలకే ఎక్కువసేపు రక్తస్రావం, మోకాళ్లు, మోచేతులు, కాళ్ల కీళ్లలో వాపు, నొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తాయి. కొన్నిసార్లు మూత్రం లేదా మలంలో రక్తం కూడా కనిపించే అవకాశం ఉంటుంది. శిశువుల్లో సర్కంసిజన్ తర్వాత అధిక రక్తస్రావం జరగడం, తొంగి నడవడం ప్రారంభించినప్పుడు శరీరంపై తెలియని గాయాల మచ్చలు కనిపించడం కూడా ప్రారంభ సంకేతాలుగా భావిస్తారు. హీమోఫీలియాకు పూర్తిస్థాయి శాశ్వత చికిత్స లేకపోయినా, ప్రస్తుతం అందుబాటులో ఉన్న చికిత్సలతో సమస్యను నియంత్రించవచ్చని నిపుణులు చెబుతున్నారు. ప్రధానంగా లోపించిన క్లాటింగ్ ఫ్యాక్టర్‌ను శిరామార్గం ద్వారా శరీరంలోకి అందించే రీప్లేస్‌మెంట్ థెరపీ ఉపయోగిస్తారు. దీన్ని రక్తస్రావం జరిగినప్పుడు లేదా ముందస్తుగా రక్తస్రావాన్ని నివారించేందుకు ఇస్తారు.పలు రకాల చికిత్సా విధానాలు..కొత్తగా వచ్చిన ఎక్స్‌టెండెడ్ హాఫ్ లైఫ్ థెరపీలు ఎక్కువసేపు శరీరంలో పనిచేయడం వల్ల తరచూ ఇంజెక్షన్లు అవసరం లేకుండా చేస్తాయని చెబుతున్నారు. అలాగే నాన్-ఫ్యాక్టర్ థెరపీలు శరీరంలో రక్తం గడ్డకట్టే ప్రక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతున్నాయి. జీన్ థెరపీ కూడా హీమోఫీలియా చికిత్సలో ఆశాజనకంగా మారుతోంది. ఈ విధానంలో శరీరంలో పనిచేసే క్లాటింగ్ ఫ్యాక్టర్ జీన్లను ప్రవేశపెట్టి దీర్ఘకాలిక ఫలితాలు పొందే ప్రయత్నాలు జరుగుతున్నాయి. భవిష్యత్తులో ఇది చికిత్స విధానాన్ని మరింత మార్చే అవకాశం ఉందని వైద్య నిపుణులు భావిస్తున్నారు. హీమోఫీలియాతో జీవించడం కేవలం మందులతో మాత్రమే పరిమితం కాదు. రోజువారీ జీవనశైలిలో కూడా అనేక జాగ్రత్తలు అవసరం అవుతాయి. క్రీడలు, ప్రయాణాలు, సాధారణ పనుల సమయంలో కూడా గాయాలు కాకుండా జాగ్రత్తపడాల్సి ఉంటుంది. ఎక్కువ దెబ్బలు తగిలే క్రీడలను దూరంగా ఉంచాలని సూచిస్తున్నారు. అయితే ఈత, సైక్లింగ్ వంటి తక్కువ ప్రమాదం ఉన్న వ్యాయామాలు కండరాలను బలపరచడంలో, కీళ్ల ఆరోగ్యాన్ని కాపాడడంలో సహాయపడతాయి.ముందస్తు జాగ్రత్తలు అవసరం..తరచూ అంతర్గత రక్తస్రావం జరగడం వల్ల దీర్ఘకాలిక కీళ్ల నొప్పులు, కదలికల సమస్యలు ఏర్పడే ప్రమాదం ఉంది. అలాగే ఆకస్మిక రక్తస్రావం భయం, చికిత్సపై పెంచుతాయని నిపుణులు చెబుతున్నారు.

# చేపలకై వెళ్లిన వ్యక్తి చెరువులో పడి మృతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు



వార్తాపత్రిక , రాజేంద్రనగర్, మే 15, : చేపలకై వెళ్లిన వ్యక్తి ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందిన సంఘటన శంషాబాద్ మండల పరిధిలోని మదనపల్లి కొత్త తండా చెందిన సేత్య చాపలకై వెళ్లి చెరువులో పడి మృతి చెందారని తెలిపారు. శంషాబాద్ రూరల్ పోలీసు ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల పరిధిలోని మదనపల్లి కొత్త తండాకు చెందిన కొర్ర సేత్య పొలం పనులు చేసుకుంటూ మదనపల్లి కొత్త తండాలోని శనీశ్వరం గుడి వద్ద పనిచేస్తుంటాడని బుధవారం అనగా 13న రాత్రి ఇంటికి వచ్చి పడుకొని 14న ఉదయం లేచి చూడగా సేద్య ఇంట్లో లేదని రోజులాగే శనేశ్వరం గుడికి వెళ్ళాడు అనుకున్నామని ఈరోజు అనగా శుక్రవారం 15-5-2026, ఉదయం 8 గంటల ప్రాంతంలో కొంతమంది పొలానికి వెళ్లే దారిలో మదనపల్లి కొత్త తండా గ్రామ పరిధిలో నల్లచెరువు వద్ద కొంతమంది పోలీసులు గుమికూడి ఉండగా ఆ చెరువులో ఒక శవాన్ని బయటకు తీయగా అట్టి శవం పరిశీలించి చూస్తే కొర్ర సేత్యగా గుర్తించడం జరిగిందని కుర్ర సేత్య కు రోజు మద్యం తాగే అలవాటు ఉందని ఆ మద్యం మత్తులోనే పొలం పక్కన ఉన్నటువంటి నల్లచెరువు

వద్ద చేపలు పట్టడం కోసం వెళ్లి ప్రమాదవశాత్తు అందులో పడి చనిపోయి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. కొర్ర సేత్య మరణం పై ఎవరికి ఎలాంటి అనుమానం లేదని తెలుపుతూ చట్ట ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

# శరీరంలోని కొలెస్ట్రాల్ స్థాయిలను గణనీయంగా తగ్గించే అవకాడో.. రోజూ తీసుకుంటే ఎంతో మంచిది..



మనం ఆహారంగా తీసుకోదగిన పండ్లల్లో అవకాడో ఒకటి. ప్రస్తుతం అవకాడో ఫిట్‌నెస్ ప్రియులు ఎక్కువగా తీసుకుంటున్న ఆహారాల్లో ఒకటిగా మారింది. సలాడ్లు, స్మూతీలు, టోస్ట్‌లు, గ్వాకమోలే వంటి వంటకాలలో దీనిని విరివిగా ఉపయోగిస్తున్నారు. తక్కువ చక్కెరలు, మంచి కొవ్వులు అధికంగా ఉండటంతో అవకాడోకు ప్రత్యేక స్థానం ఏర్పడింది. మృదువైన వెన్నలాంటి గుజ్జుతో ఉండే ఈ పండు ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు అందిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా రెండు వారాల పాటు ప్రతిరోజూ అవకాడో తింటే శరీరంలో కొన్ని మార్పులు కనిపిస్తాయని పేర్కొంటున్నారు.

కొలెస్ట్రాల్ తగ్గేందుకు..అవకాడోలో మోనో అన్‌శాచురేటెడ్ ఫ్యాట్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్‌గా భావించే ఎల్‌డీఎల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. దీంతో గుండె ఆరోగ్యం మెరుగుపడే అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ పండులో ఫైబర్‌తోపాటు కొన్ని మొక్కల సమ్మేళనాలు కూడా ఉంటాయి. ఇవి పేగుల్లో మంచి బ్యాక్టీరియా పెరుగుదలకు సహాయపడతాయి. ఫలితంగా జీర్ణక్రియ మెరుగుపడి జీర్ణాశయ ఆరోగ్యానికి మేలు జరుగుతుందని పేర్కొంటున్నారు. అవకాడోలో పొటాషియం కూడా అధికంగా ఉంటుంది. ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. అలాగే గుండె సంబంధిత ఆరోగ్యాన్ని మెరుగుప రచడ ంలో కూడా ఉపయోగపడుతుందని చెబు తున్నారు. అంతేకాకుండా ఫైబర్, ఆరోగ్య కరమైన కొవ్వుల కలయిక వల్ల అవకాడో ఎక్కువసేపు కడుపు నిండిన భావనను కలిగి స్తుంది. దీంతో అతిగా తినే అలవాటు తగ్గే అవకాశం ఉంటుంది. రోజుకు అర అవకాడో నుంచి ఒక అవకాడో వరకు తీసుకోవడం చాలావ ందికి సరిపోతుందని సూచిస ్తున్నారు.యాంటీ ఆక్సిడెంట్లు అధికం..

వెన్న, మయోనైస్ లేదా ఎక్కువ క్రీమ్ ఉండే డ్రెస్సింగ్‌లకు బదులుగా అవకాడోను ఉపయోగిస్తే ఆహారంలోని కొవ్వుల నాణ్యత మెరుగుపడుతుందని కూడా నిపుణులు చెబుతున్నారు. అవకాడోలో గ్లుటాథయోన్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు ఉండటం వల్ల కాలేయం హానికర పదార్థాలను బయటకు పంపడంలో సహాయపడుతుందని పేర్కొంటున్నారు. అలాగే ఇందులో విటమిన్ సి, బి9, ఇ లాంటి యాంటీ ఆక్సిడెంట్ విటమిన్లు ఉండటంతో శరీర కణాలను రక్షించడంలో ఉపయోగపడతాయి. కాలేయ ఆరోగ్యానికి మద్దతు ఇచ్చే ఖనిజాలు కూడా ఇందులో లభిస్తాయని చెబుతున్నారు. ఒలెక్ యాసిడ్ అనే ఆరోగ్యకరమైన కొవ్వు కూడా అవకాడోలో ఉండటం వల్ల శరీరానికి మంచి శక్తిని అందించడంలో ఇది సహాయపడుతుంది. సరైన మోతాదులో తీసుకుంటే అవకాడో సమతుల ఆహారంలో ఆరోగ్యకరమైన ఎంపికగా ఉపయోగపడుతుందని నిపుణులు సూచిస్తున్నారు.

# కాక్టస్ పండును తినవచ్చు, సురక్షితమే.. దీన్ని కట్ చేయడంలో జాగ్రత్తలు పాటించాలి..



ముళ్లతో కప్పి ఉండే కాక్టస్ పండును చూసిన వెంటనే చాలామందికి దాన్ని తినాలనే ఆసక్తి కంటే భయం ఎక్కువగా ఉంటుంది. కానీ సరైన విధంగా పట్టుకుని తొక్క తీస్తే ఈ పండు చాలా రుచికరంగా ఉండటమే కాకుండా ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. ప్రపంచంలోని అనేక ప్రాంతాల్లో దీనిని ప్రిక్లీ పియర్ అని పిలుస్తారు. బయట భాగం గట్టిగా, ముళ్లతో ఉండినా లోపల భాగం మాత్రం తియ్యగా, రసంతో నిండుగా ఉంటుంది. వేసవిలో శరీరానికి చల్లదనాన్ని ఇవ్వడంలో కూడా ఈ పండు ఉపయోగపడుతుంది. కాక్టస్ పండ్లు ఆకుపచ్చ, పసుపు, గులాబీ, గాఢ ఊదా వంటి రంగుల్లో కనిపిస్తాయి. లోపలి గుజ్జు తేమగా ఉండి స్వల్ప తీపి రుచిని ఇస్తుంది. కొంతమంది దీనిని పుచ్చకాయ, బెర్రీల రుచుల మిశ్రమంలా ఉంటుందని చెబుతారు. ఇందులో చిన్న గింజలు ఉంటాయి. అవి తినడానికి సురక్షితమే. ఈ పండులో ఫైబర్, విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉండటంతో శరీరానికి పోషణ అందుతుంది.ఇలా కట్ చేయాలి..ఈ పండుపై ఉండే ముళ్లు మొక్కను రక్షించేందుకు సహజంగా ఏర్పడినవి. పెద్ద ముళ్లతో పాటు కంటికి సరిగ్గా కనిపించని చిన్న రోమాల్లాంటి గ్లోచిడ్స్ కూడా ఉంటాయి. ఇవి చర్మానికి అంటుకుని దురద లేదా అసౌకర్యాన్ని కలిగించవచ్చు. అందుకే పండును చేతులతో నేరుగా పట్టకుండా జాగ్రత్తగా హ్యాండిల్ చేయడం అవసరం. కాక్టస్ పండును కట్ చేయడానికి ముందుగా పదునైన కత్తి, గట్టి కటింగ్ బోర్డు, టాంగ్స్ లేదా మందమైన గ్లౌజులు, తొక్క తీసిన పండును పెట్టడానికి శుభ్రమైన బౌల్ సిద్ధంగా ఉంచుకోవాలి. గ్లౌజులు లేదా టాంగ్స్ ఉపయోగిస్తే ముళ్లు చేతికి గుచ్చుకునే ప్రమాదం తగ్గుతుంది. మొదట పండును టాంగ్స్ సహాయంతో పట్టుకుని నీటితో బాగా కడగాలి. పైభాగంలో ఉండే చిన్న ముళ్లు తొలగేలా మెల్లగా రుద్దాలి. తర్వాత కత్తితో పండు పై భాగం, కింది భాగాన్ని కోయాలి. ఆపై పొడవుగా ఒక చిన్న కోత పెట్టాలి. కోత చాలా లోతుగా కాకుండా కేవలం తొక్క వరకు మాత్రమే ఉండాలి.

# మెదక్‌లో దారుణం భారమౌతుందని భావించి బిడ్డను 3 లక్షలకు అమ్మిన కన్నవాళ్లు

**మెదక్ జిల్లా:** మెదక్ జిల్లాలో కన్నప్రేమ కర్కశంగా మారింది. కడుపున పుట్టిన పసికందును కాసుల కోసం అమ్మేసుకున్నారు. ఆరు రోజుల ఆడబిడ్డను మూడు లక్షల రూపాయలకు విక్రయించిన దారుణ ఘటన కలకలం రేపుతోంది. డెలివరీ అయిన కొన్నిరోజుల తర్వాత పాప కనిపిం చకపోవడంతో ఐసీడీఎస్ (ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ అథారిటీ) అధికారులకు అనుమానం వచ్చింది. విషయం పోలీసులకు చేరడంతో గుట్టు బయటపడింది. పాపను క్షేమంగా రక్షించిన పోలీసులు తొమ్మిది మంది నిందితులను అరెస్ట్ చేశారు. శిశువిక్రయాలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. భారంగా భావించి అమ్మకం : కొల్చారం మండలం పోతిరెడ్డిపల్లి తండాకు చెందిన దేవీసింగ్, శిరీష దంపతులకు ఇప్పటికే ముగ్గురు సంతానం ఉన్నారు. ఈ ఏడాది మార్చి 27న మెదక్ మాతా శిశు సంరక్షణ కేంద్రంలో శిరీషకు నాలుగో సంతానంగా ఆడపిల్ల జన్మించింది. అయితే, నలుగురు పిల్లల పోషణ భారమని భావించిన ఈ దంపతులు నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌కు చెందిన శారద అనే మహిళా మధ్యవర్తిని ఆశ్రయించారు. "శిరీష-దేవీసింగ్ వీళ్లు పోతిరెడ్డిపల్లి తండాకు చెందిన వ్యక్తులు.



ఇటీవల ఓ పాపకు శిరీష జన్మనిచ్చింది. ఆ తర్వాత ఆ పిల్ల కనిపించకపోవటంతో అనుమానం వచ్చి మాకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు వచ్చిన వెంటనే మెదక్ ఎస్పీకి తెలియాజేశాం. వెంటనే ఎఫ్ఐఆర్‌ను నమోదు చేసి ఆదేశాలు ఇవ్వటం జరిగింది. ఆదేశాల మేరకు మెదక్ జోన్ ఇన్‌స్పెక్టర్ వారి సిబ్బందితో చర్యలు చేపట్టారు" - ప్రసన్న కుమార్, మెదక్ డీఎస్పీరూ. 40 వేలు తల్లిదండ్రుల వాటా : సిద్దిపేట జిల్లా అల్లినగర్‌కు చెందిన సంతానం లేని దంపతులైన బొమ్మ కళమ్మ, లింగయ్యలకు పసికందును మూడు లక్షల రూపాయలకు విక్రయించేలా బేరం కుదుర్చుకున్నారు. ఏప్రిల్ ఒకటో తేదీన మెదక్ ఎంసీహెచ్ ఆసుపత్రి సమీపంలోనే ప్రధాన మధ్యవర్తి శారద డబ్బులు తీసుకుని పాపను కొనుగోలు చేసిన దంపతులకు అప్పగించింది. అయితే ఇక్కడే అసలు ట్విస్ట్ ఉంది. కొనుగోలు దారుల నుంచి తీసుకున్న మూడు లక్షల రూపాయలలో ప్రధాన మధ్యవర్తి శారద సింహభాగం తనే నొక్కేసింది. కన్న తల్లిదండ్రులకు కేవలం 40 వేల రూపాయలు ఇవ్వగా, మిగతా ఐదుగురు సబ్-మీడియేటర్లకు తలా పదివేల చొప్పున పంచిపెట్టింది. "ఈ శిరీష మార్చి 27న మాతాశిశు కేంద్రంలో జన్మనిచ్చింది. అయితే వాళ్లకు తెలిసిన కొందరు వ్యక్తుల సహాయంతో శారద అనే లేడీ దగ్గరకు వచ్చింది. ఈమెనే దీంట్లో కీ రోల్ ప్లే చేసింది. గజ్వేల్ దగ్గర అలీ నగర్‌లో కూర్మ కమ్యూనిటీకి చెందినవాళ్లకి అమ్మారు. ఏప్రిల్?1, 2026న ఆసుపత్రి సమీపంలోనే పాపను అమ్మి డబ్బు తీసుకుంది. అందులో తల్లిదండ్రులకు రూ.40 వేలు ఇవ్వటం జరిగింది" - ప్రసన్న కుమార్, మెదక్ డీఎస్పీమొత్తం 10 మందిపై కేసు నమోదు : ఐసీడీఎస్ కొల్చారం మండల సూపర్‌వైజర్ అనసూయకు వచ్చిన అనుమానంతో విషయం పోలీసులకు చేరింది. రంగంలోకి దిగిన టౌన్ సీఐ మహేష్ కేసు నమోదు చేసి విచారణ జరిపారు. కొనుగోలు చేసిన వారి నుంచి పాపను క్షేమంగా స్వాధీనం చేసుకున్నారు. ఈ శిశు విక్రయ వ్యవహారంలో మొత్తం పది మందిపై కేసు నమోదు చేసినట్లు మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్ తెలిపారు. తొమ్మిది మంది నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పాప తండ్రి దేవీసింగ్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడని అతని కోసం గాలిస్తున్నామని పోలీసులు తెలిపారు. చిన్నారిని ఐసీడీఎస్ అధికారులకు అప్పగించిన పోలీసులు శిశు సంరక్షణ కేంద్రానికి తరలించారు."దీంట్లో 10 మందిని ముద్దాయిలుగా గుర్తించాం. వీరిలో 9 మందిని అదుపులోకి తీసుకున్నాం. ఎవరైతే పిల్లల్ని దత్తత చేసుకోవాలనుకున్నారో వాళ్లను కూడా తీసుకుని వచ్చాం. ఇటువంటి పనులకు దయచేసి ఎవర్ని ప్రోత్సహించవద్దు. పిల్లలు లేని వారు ఉంటే లీగల్ అడాప్షన్?కే వెళ్లాలి"

# హైదరాబాద్‌కు హైస్పీడ్ రైలు కనెక్టివిటీపై తెలంగాణ ప్రభుత్వం స్పెషల్ ఫోకస్



**హైదరాబాద్, మే 15 :** హైస్పీడ్ రైలు కారిడార పై తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావు (శుక్రవారం) సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ముంబై, చెన్నై, బెంగళూరుకు హైస్పీడ్ రైలు కనెక్టివిటీ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కేంద్ర రైల్వేశాఖతో కలిసి డీపీఆర్‌లు సిద్ధం చేయాలని దిశానిర్దేశం చేశారు. తెలంగాణ రైజింగ్ 2047కు హైస్పీడ్ రైల్ ప్రాజెక్టులు కీలకమని చెప్పుకొచ్చారు. పారిశ్రామిక, ఐటీ, పర్యాటక రంగాలకు ఈ ప్రాజెక్ట్‌తో ప్రయోజనకరమని తెలిపారు. హైదరాబాద్ పుణె -- ముంబై కారిడార్‌లకు సంబంధించిన డీపీఆర్ సిద్ధం చేయాలని మార్గ నిర్దేశం చేశారు. 671 కిలోమీటర్ల మార్గానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. తెలంగాణలో 93 కిలోమీటర్లమేర భూసేకరణ అవసరమని తెలిపారు. హైదరాబాద్ -- బెంగళూరు, చెన్నై కారిడార్లకు 123 కిలోమీటర్ల భూసేకరణ కావాలని చెప్పారు. ఎవీణూా, +వీ=, రైల్వేశాఖల సమన్వయంతో ఈ ప్రాజెక్టు అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. భూసేకరణ, కనెక్టివిటీ, మౌలిక వసతులపై చర్యలకు సీఎస్ రామకృష్ణరావు ఆదేశాలు జారీ చేశారు.

# పంట కొనుగోళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**మాల్, మే 15 :** పంటల కొనుగోళ్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం దారుణంగా విఫలమైందని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం కొండమల్లెపల్లిలో నిర్వహించిన మహా ధర్నా కార్య క్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముఖ్య మంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు వెంటనే కొను గోలు



కేంద్రాలను సందర్శించి రైతుల కష్టాలను తెలుసుకోవాలన్నారు. రైతులు 40 రోజుల నుండి ఎదురు చూస్తున్నారని, తమ పంటను అమ్ముకోవడానికి కొనుగోలు కేంద్రాల వద్దే పడిగాపులు కాస్తున్నట్లు తెలిపారు. కాగా రైతులను కాంగ్రెస్ సర్కార్ ముప్పుతిప్పలు పెడుతుందని దుయ్యబట్టారు. గన్నీ బ్యాగులివ్వరు, కాంటా పెట్టరు, లారీలు రావన్నారు. నెల దాటినా కొనుగోళ్ల ఊసే లేదన్నారు.- ఎన్నికల ముందు అలవికాని హామీలిచ్చి, నమ్మించి గద్దెనెక్కినంక రైతులను నట్టేట ముంచిన రాబందు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. పండించిన పంటను నెలల తరబడి కొనుగోలు చేయక, కల్లాల్లో ఉన్న ధాన్యం కళ్లప్పగించి చూస్తూ కన్నీళ్లు పెట్టిస్తుందన్నారు. పంట వేసినంక యూరియా ఇవ్వకుండా రైతులను లైన్లలో నిలబెట్టి చెప్పులరిగేలా తిప్పిన దద్దమ్మ సీఎం రేవంత్ అన్నారు. రైతన్న బతుకును ఆగం చేసిన రేవంత్ ప్రభుత్వాన్ని అదే రైతన్న కాంగ్రెస్ పార్టీని బొందపెట్టడం ఖాయం అన్నారు. ప్రభుత్వం రైతుల నుండి తరుగు పేరిట 2 కేజీల వడ్లు కట్ చేస్తున్నారు, మిల్లర్లు 3 కేజీలు అధికారులు ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు.కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంతో ఇప్పటికే అన్నదాతలకు అపార నష్టం జరిగిందన్నారు. పేరుకే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు కానీ ఒక్క గింజ కూడా ప్రభుత్వం కొనడం లేదన్నారు. ఇప్పటికైనా ఎలాంటి ఆంక్షలు లేకుండా సకాలంలో వడ్లు కొనుగోలు పూర్తి చేయాలని

# పంపిణీకి ముహూర్తం కుదిరింది - సమస్యల గురించి కూడా పట్టించుకోండి

నల్గొండ జిల్లాలో రెండు పడక గదుల ఇళ్ల లబ్ధిదారులకు గృహయోగంపై ఆశలు చిగురిస్తు న్నాయి. నిర్మాణాలు పూర్తయినా ఇప్పటివరకు పంపిణీ కాకుండా ఉన్న డబుల్ బెడ్‌రూం ఇళ్లను జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అందజేయేందుకు అధికారులు ఏర్పాట్లు వేగవంతం చేస్తున్నారు. అయితే ఏళ్ల తరబడి వాడుకలో లేకపోవడంతో గృహ సముదాయాల్లో అనేక సమస్యలు బయటపడుతున్నాయి.గత ప్రభుత్వ హయాంలో ఇళ్ల నిర్మాణం : నిరుపేదల ఆత్మగౌరవ ప్రతీకగా భావించిన రెండు పడక గదుల ఇళ్ల పంపిణీకి నల్గొండ జిల్లాలో మార్గం సుగమమవుతోంది. గత ప్రభుత్వ హయాంలో జిల్లాలోని వివిధ నియోజకవర్గాల్లో ఈ ఇళ్ల నిర్మాణాలు చేపట్టినా మౌలిక వసతుల లోపం, గుత్తేదారుల నిర్లక్ష్యం కారణంగా పనులు సంవత్సరాలుగా నిలిచిపోయాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేసి పేదలకు ఇళ్లు అందజేస్తామని ప్రకటించింది.ఇళ్ల పంపిణీకి సిద్ధమౌతున్న అధికారులు : ఇందిరమ్మ ఇళ్ల కోసం వచ్చిన దరఖాస్తులను ఎల్-1, ఎల్-2, ఎల్-3



జాబితాలుగా విభజించారు. ప్రస్తుతం ఇంటి స్థలాలు ఉన్న ఎల్-1 లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు చేస్తుండగా స్థలాలు, ఇళ్లు లేని ఎల్-2 దరఖాస్తుదారులకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు కేటాయించేందుకు కసరత్తు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో జూన్ 2న జిల్లావ్యాప్తంగా ఇళ్ల పంపిణీకి అధికారులు సిద్ధమవుతున్నారు. అస్తవ్యస్తంగా వసతులు : ఈటీవీ-ఈనాడు బృందం క్షేత్రస్థాయిలో పరిశీలించగా అనేక సమస్యలు వెలుగుచూశాయి. ఏళ్లుగా పంపిణీ కాకపోవడంతో గృహ సముదాయాలు ఆకతాయిల అడ్డాగా మారాయి. కిటికీల అద్దాలు, విద్యుత్ బోర్డులు, నీటి పైపులు ధ్వంసమయ్యాయి. మద్యం సీసాలు ప్రాంగణాల్లో కనిపిస్తున్నాయి. కొన్ని ఇళ్లలో గబ్బిలాలు చేరగా మరుగుదొడ్లు అపరిశుభ్రంగా మారాయి. నీటి ట్యాంకులు దెబ్బతిన్నాయి. ఇంకా రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, మురుగునీటి పైపులు వంటి మౌలిక వసతుల పనులు పూర్తికాలేదు. అమృ త్-2 పథకం కింద తాగునీటి కనెక్షన్లు కూడా ఏర్పాటు చేయాల్సి ఉంది."నల్లగొండ పట్టణ ంలో 552 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను 2017లో అనేక పోరాటాలు చేశాం.్తామని ప్రభుత్వం తెలియజేసింది. దానికి ధన్యవాదాలు. కానీ అక్కడ కనీస వసతుల విషయంలో మాత్రం నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టుగా నత్తనడకగా సాగుతుంది. ఆ ఇళ్లలో కావాల్సిన కరెంట్?, నీళ్లు, డ్రైనేజీ సౌకర్యాలు కల్పిస్తే తుమ్మల వీరారెడ్డి, సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శిమొత్తం 8,155 డబుల్? బెడ్?రూం పరిధిలో మొత్తం 8,155 డబుల్ బెడ్‌రూం ఇళు నిర్మించారు. ఇందులో జూన్ 2న మొదటి విడతగా 1,574 ఇళ్లను పంపిణీ చేయనున్నారు. నల్గొండ మండలంలో 552, మిర్యాలగూడలో 560, తిప్పర్తిలో 100, బ్రాహ్మణవెల్లంలో 150, ఔరావాణిలో 80, చిట్యాలలో 132 ఇళ్లు అందజేయనున్నారు. గతంలో లాటరీ ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు మౌలిక వసతుల కొరత కారణంగా ఇళ్లు అప్పగించలేదు. ఈసారి వారికి కూడా తాళాలు అందజేస్తామని అధికారులు చెబుతున్నారు." 2164 డబుల్? బెడ్?రూం ఇళ్లు ఇంకా ఇవ్వాల్సి ఉంది. అందులో 31 కాలనీలు ఉన్నాయి. వాటిలో ఇప్పటికే 19 కాలనీలను అందించాం. ఇంకా 12 కాలనీలు ఇవ్వాల్సి ఉంది. నల్గొండలో 552, మిర్యాలగూడలో 560, తిప్పర్తిలో 100 ఇళ్లను జూన్? 2 అందించటానికి గౌరవ మంత్రిగారు ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి జూన్? 2నే గృహప్రవేశాలు చేయాలని ఆదేశాలిచ్చారు" - చంద్రశేఖర్, నల్గొండ జిల్లా కలెక్టర్లబ్ధిదారుల ఆశాభావం : ఈసారైనా ప్రభుత్వం వాయిదా వేయకుండా ఇళ్ల పట్టాలు అందజేస్తే తమ సొంతింటి కల నెరవేరుతుందని లబ్ధిదారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మిగిలిన మౌలిక వసతుల పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కోరుతున్నారు.

# 'బండి సంజయ్ కొడుకు భగీరథ్ సీఎం రేవంత్ రెడ్డి ఇంట్లో ఉన్నాడని తెలిసింది'

**హైదరాబాద్, మే 15:** తెలంగాణ రాజకీయాల్లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ పోక్సో కేసు సెగలు రేపుతోంది. బండి భగీరథ్‌పై ఉన్న కేసు విషయంలో కాంగ్రెస్ బహిష్కృత నేత బక్క జడ్సన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. ఒక మైనర్ అమ్మాయిని బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కౌరవుల లాగా వేధిస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బండి సంజయ్ కొడుకుని కాపాడటం కోసమే రేవంత్ రెడ్డి పోలీసులను అడ్డుకుంటున్నారని ఆరోపించారు.' ఒక ఐపీఎస్ భార్యను చంపితే 48 గంటల్లో పుణే వెళ్లి నిందితులను పట్టుకున్న పోలీసులు.. ఇక్కడ ఉన్న భగీరథ్‌ను ఎందుకు పట్టుకోలేకపోతున్నారు? నిందితుడు రేవంత్ రెడ్డి ఇంట్లోనే ఉన్నాడని నాకు ఫోన్ వచ్చింది. పోలీసులే అతడిని రక్షిస్తూ.. మాకు దొరకడం



లేదని అబద్ధాలు చెబుతున్నారు.' అని బక్క జడ్సన్ మండిపడ్డారు. సిట్ విచారణ కేవలం కాలయాపన కోసమే వేశారని.. బండి సంజయ్ తన కొడుకుని కాపాడుకోవడానికి విపరీతంగా డబ్బు ఖర్చు పెడుతున్నారని విమర్శించారు.గతంలో మిస్ ఇంగ్లాండ్ మిల్లా మ్యాగీని వేధించినప్పుడు బీజేపీ స్పందిం చలేదని, ఇప్పుడు కాంగ్రెస్ కూడా అదే దారిలో నడుస్తోం దని జడ్సన్ విమర్శించారు. జర్నలిస్ట్ సంగప్పనే ఆ మైనర్ అమ్మాయి వీడియోలను మీడియ ఓూకు ఇచ్చారని సంచలన వ్యాఖ్యలు చేశారు. లోకల్ మీడియా ఒక బ్రోకర్ మీడియా గా మారిపోయిం దని, ఈ పోక్సో కేసుపై ఒక్క వార్త కూడా వేయటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.అసలు కేటీఆర్‌కు కాదని... బండి సంజయ్ కొడుకుకే డ్రగ్స్ టెస్ట్ చేయించాలని జడ్సన్ డిమాండ్ చేశారు. ఇక్కడ టెస్ట్ చేస్తే రేవంత్ రెడ్డి మేనేజ్ చేసే అవకాశం ఉందని అందుకే చెన్నై తీసుకువెళ్లి పరీక్షలు నిర్వహించాలని కోరారు. భవిష్యత్తులో ఈ మైనర్ అమ్మాయి బండి సంజయ్‌పై పోటీ చేస్తే ఆయన చిత్తుగా ఓడిపోవడం ఖాయమని, అప్పుడు ఆమెనే అతడిని ఈడ్చుకుపోయి జైలులో వేస్తుందని హెచ్చరించారు. బండి సంజయ్ కొడుకుని అరెస్ట్ చేయమన్నందుకు తనను పోలీసులు వేధించారని జడ్సన్ ఆరోపించారు.కాగా, బండి భగీరథ్ తనను వేధింపులకు గురి చేశాడని ఓ మైనర్ అమ్మాయి హైదరాబాద్‌లో కేసు పెట్టింది. దీంతో భగీరథ్‌పై పోలీసులు పోక్సో కేసు పెట్టారు. ఆ తర్వాత సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా సిట్ బృందాన్ని ఏర్పాటు చేశారు. అయితే ప్రస్తుతం బండి భగీరథ్ పరారీలో ఉన్నాడు. అతడి కోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలపగా.. రెండ్రోజుల టైం ఇస్తే తాను విచారణకు సహకరిస్తానని భగీరథ్ పోలీసులు మెయిల్ పంపాడు. దీంతో ఈ ఎపిసోడ్‌లో ఎటువంటి పరిణామాలు చోటు చేసుకుంటా యనేది ప్రస్తుతం హాట్ టాఫిక్‌గా మారింది.

# జవహర్‌నగర్ నేపాలీ ముఠా దోపిడీ కేసు.. ప్రధాన నిందితుల అరెస్ట్

**హైదరాబాద్, మే 15:** జవహర్‌నగర్ నేపాలీ ముఠా దోపిడీ కేసులో పోలీసులు పురోగతి సాధించారు. ఈ కేసులో ప్రధాన నిందితులుగా ఉన్న మమత అలియాస్ మీనా కడాయత్, ఆమె భర్త రమేశ్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నేపాల్ సరిహద్దుల్లో ఈ దంపతులు అరెస్ట్ అయ్యారు. ఈ కేసులో నిందితులుగా ఉన్న మరో నలుగురి కోసం పోలీసులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. చోరీ జరిగిన రోజు యజమాని ద్విచక్ర వాహనాన్ని తీసుకుని దుండగులు పరారయ్యారు.ఆ బైక్‌ను యాప్రాల్లోని పెట్రోల్ బంకు వద్ద వదిలి వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసుతో సంబంధం ఉన్న ఏజెంట్ భీమ్‌ను పోలీసులు విచారిస్తున్నారు. ప్రధాన నిందితులను రేపటిలోగా హైదరాబాద్‌కు తరలించనున్నట్లు సమాచారం. అలాగే ఈ కేసులో మిగిలిన నిందితులు నేపాల్‌లో తలదాచుకున్నట్లు తెలుస్తోంది. రెండు రోజుల క్రితం జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్



పరిధిలోని కౌకూరు గోల్ఫ్ ఎన్‌క్లేవ్‌లో రిటైర్డ్ ప్రొఫెసర్ మురళీధర్ మోహన్ దంపతులను బంధించి.. నేపాలీ ముఠా దోపిడీకి పాల్పడిన విషయం తెలిసిందే. దాదాపు 75 తులాల బంగారం, 20 కిలోల వెండితో దుండగులు పరారయ్యారు. ఈ దోపిడీపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో జాప్యం వద్దు



**భూదాన్ పోచంపల్లి, మే 15 :** రైతులకు ఇబ్బందులు కలుగకుండా ధాన్యం కొనుగోలు, లోడింగ్ ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా చూడాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. శుక్రవారం భూదాన్ పోచంపల్లి మండలం ముక్తాపూర్, జూలూరు పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించారు. కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియపై అధికారులు, నిర్వాహకులు, రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు ప్రారంభించి ఎన్ని రోజులు అయ్యిందని, ఇప్పటి వరకు ఎంత మేర ధాన్యం కొనుగోలు చేశారని, ప్రస్తుతం కొనుగోలు కేంద్రంలో ఎంత ధాన్యం నిల్వ ఉన్నాయని ఆరా తీశారు. ఎఇబ్బందులు లేకుండా వేగంగా కొనుగోళ్లు కొనసాగించాలని సూచించారు. రోజుకు ఎన్ని లారీల ధాన్యం లోడింగ్ చేసి పంపుతున్నారని, లారీలు సరిపడా ఉన్నాయా అని ఆరా తీశారు.లారీలు తక్కువగా రావడం వల్ల కాంటా ప్రక్రియలో ఏమైనా ఆలస్యం జరుగుతుందా అని ప్రశ్నించారు.

# ఖమ్మంలో వింత పరిస్థితి.. ముగ్గురు మంత్రులున్నా దవాఖానల్లో వసతులు సున్నా..!

**హైదరాబాద్ :** పేరుగొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా ఉంది ఖమ్మం)జిల్లా ప్రజల పరిస్థితి. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పట్టం కడితే ఖమ్మం జిల్లా నుంచి ముగ్గురు మంత్రులయ్యారు. అందులో ఒకరు డిప్యూటీ సీఎం కూడా ఈ జిల్లా నుంచే ఉండటం విశేషం. అయితే క్యాబినేట్‌లో ముగ్గురు మినిస్టర్స్ ఉన్నా ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ దవాఖాన దుస్థితి ఏ మాత్రం మారడం లేదు. పలు దవాఖానల్లో లో వోల్టేజ్ సమస్యతో ఏసీలు, వైద్య పరికరాలు పని చేయకపోవడంతో రోగులు, వైద్యులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.ఖమ్మం జిల్లా ప్రధాన హాస్పిటల్‌లో విద్యుత్ సరఫరాకు సరిపడా ట్రాన్స్‌ఫార్మర్లు లేక, లో వోల్టేజ్ సమస్యలతో ఐసీయూ, ఆపరేషన్ థియేటర్లు, బాలింతల



విభాగంలో సైతం ఏసీలు పని చేయడం లేదని ఫిర్యాదులు వెల్లువెత్తున్నాయి. 240 రావాల్సిన వోల్టేజ్ కేవలం 180 నుండి 200 మాత్రమే రావడంతో పరికరాలు తరచుగా కాలిపోతున్నాయని దవాఖాన వైద్య సిబ్బంది చెప్తున్నారు.అలాగే ఏసీలు లేక ఆపరేషన్ థియేటర్, ఐసీయూల నుంచి దుర్వాసన వస్తుందని సిబ్బంది ఆరోపిస్తున్నారు. పలు విభాగాల్లో అత్యవసర పరికరాలు కూడా పని చేయకపోవడంతో సరైన చికిత్స అందించలేకపోతున్నామని వైద్యుల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎండాకాలంలో ఏసీలు పనిచేయక రోగులు, వైద్యులు ఇబ్బంది పడుతున్నారని సరిపడా ట్రాన్స్‌ఫార్మర్లు అమర్చి, నాణ్యమైన విద్యుత్ అందించాలని రోగులు, సిబ్బంది కోరుతున్నారు.

# ఏపీకి ఏఎంసీఏ ప్రాజెక్టు.. ఎక్స్‌లో పవన్ కల్యాణ్ స్పందన



**అమరావతి, మే 15:** శ్రీసత్యసాయి జిల్లా పుట్ట పర్తిలో ఏఎంసీఏ ప్రాజెక్టుకు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేశా రు. పుట్టపర్తిలో రూ.15,803 కోట్ల పెట్టు బడితో ఫైటర్‌జెట్ల తయారీ కేంద్రం ఏర్పాటు కానుంది.ఈ ప్రాజెక్టు ద్వారా 7,500 మంది ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఏఎ ంసీఏ ప్రాజెక్టుపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు. ఆత్మనిర్భర్ భారత్ నిర్మాణానికి, పరివర్తనాత్మక జాతీయ కార్యక్రమాల ద్వారా రాష్ట్రాలకు సాధికారత కల్పించడానికి అచంచలమైన నిబద్ధత కనబరుస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి పవన్ కృతజ్ఞతలు తెలియజేశారు. 'రక్షణ, ఏరోస్పేస్, డీప్ టెక్నాలజీ రంగాలలో ఆంధ్రప్రదేశ్ ఒక శక్తి కేంద్రంగా మారే ప్రయాణంలో ఇది ఒక కీలకమైన మైలురాయి. రూ.15,800 కోట్ల పెట్టుబడితో 650 ఎకరాలలో ఎయిర్‌క్రాఫ్ట్ ఇంటిగ్రేషన్ ౚ ఫ్లైట్ టెస్ట్ సెంటర్‌తో పాటు ప్రధాన రక్షణ, డ్రోన్ ఎకోసిస్టమ్ ప్రాజెక్టులను స్థాపించడం అనేది, నవకల్పన ఆధారిత వృద్ధి, వ్యూహాత్మక స్వావలంబన దిశగా ఒక చరిత్రాత్మక ముందడుగు. సాంకేతిక పురోగతిని వేగవంతం చేయడంతో పాటు, 7,500కు పైగా ఉపాధి అవకాశాలను సృష్టిస్తుందని అంచనా. ఆత్మనిర్భర్ భారత్ నిర్మాణానికి, సాధికారత కల్పించడానికి అచంచలమైన నిబద్ధత కనబరుస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి నా హృదయపూర్వక కృతజ్ఞతలు.

# తండ్రి ఆశయాన్ని నెరవేర్చిన కుమారుడు - సందిపూడిలో 'కాటన్ విగ్రహం ఏర్పాటు

**ఉభయగోదావరి జిల్లా:** ధవళేశ్వరం ఆనకట్ట నిర్మించి ఉభయగోదావరి జిల్లాలను సస్య శ్యావ ులం చేసిన సర్ ఆర్థర్ కాటన్ అంటే గోదావరి జిల్లా వాసులకు వెలకట్టలేని అభిమానం. ఊరు వాడా విగ్రహాలు పెట్టి మరీ ఆయన సేవలను గుర్తు చేసుకుంటారు. రూ. 8 లక్షలు సొంత డబ్బు వెచ్చించి ఓ కౌలు రైతు "కాటన్" విగ్ర హం ఏర్పాటు చేసి తన మమకారం చాటారు. ఏళ్లనాటి తన తండ్రి కలను సాకారం చేయ డంతోపాటు ఆ ప్రాంత వాసులకు కాటన్ దొం ్పై ఉన్న మమకారాన్ని చాటిచెప్పారు.బ్రిటీష్ ఇంజనీర్ సర్ ఆర్థర్ కాటన్ : గుర్రంపై ఠీవిగా కూర్చున్న ఈ విగ్రహం కోనసీమ జిల్లా ఆలమూరు మండలం సందిపూడి గ్రామంలో కొలువుదీరింది. ఆయన ఎవరో కాదు బ్రిటీష్ ఇంజనీర్ సర్ ఆర్థర్ కాటన్. ఆయన్ని గోదా రోళ్లు దైవంగా కొలుస్తారు. ఆయన నిర్మించిన ఆనకట్టే ఆ ప్రాంతానికి జీవనాధారం. ఆ మహనీయుడిపై ఉన్న కృతజ్ఞతను చాటుకో వాలని ఓ కౌలు రైతు తపించాడు. సొంత ఇల్లు,



సెంటు భూమి లేకపోయినా తండ్రికిచ్చిన మాట కోసం లక్షలు వెచ్చించి కాటన్ విగ్రహాన్ని ప్రతిష్ఠించాడు. ఒక సామాన్యుడి అసాధారణ సంకల్పానికి నిలువెత్తు నిదర్శనం ఈ విగ్రహం. 8 లక్షల రూపాయలతో విగ్రహం : సందిపూడి గ్రామానికి చెందిన కౌలు రైతు దొడ్డా సత్తిపండు తన తండ్రి వెంకయ్య చిరకాల వాంఛ నెరవేర్చడానికి ఈ విగ్రహాన్ని నిర్మించారు. అప్పట్లో కరవు కాటకాలను చూసిన వెంకయ్య ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసిన కాటన్ దొరకు తన ఊర్లో విగ్రహం ఉండాలని కోరుకునేవారు. ఆయన మరణానంతరం, ఆ బాధ్యతను సత్తిపండు భుజానికెత్తుకున్నారు. 8 లక్షల రూపాయల వ్యయంతో దీన్ని నిర్మించారు. దాతలు ముందుకు వచ్చినా రూపాయి తీసుకోకుండా, సొంత డబ్బునే ఖర్చు చేశారు. 3 సెంట్ల స్థలంలో అందమైన ప్రాకారం, పచ్చని చెట్లు, రైతులు కూర్చునేందుకు వీలుగా బెంచీలు ఏర్పా టు చేసి ఒక మినీ పార్కులా తీర్చిదిద్దారు. సాధా రణంగా తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఆలయాలు కట్టడం చూస్తుంటాం. కానీ, పరాయి దేశస్థుడైనా తమ బతుకుల్లో వెలుగులు నింపిన ఇంజి నీర్‌కు ఇలా విగ్రహం కట్టడం గోదారోళ్ల మమకారానికి నిదర్శనమని స్థానికులు కొనియా డుతున్నారు. భావితరాలకు కాటన్ దొర గొప్పతనాన్ని చాటిచెప్పిన సత్తిపండుపై ప్రశం సల జల్లు కురుస్తోంది. ధవళేశ్వరం ఆనకట్టతో కోనసీమను కోటి రత్నాల సీమగా మార్చిన ఆ భగీరథుడికి, విగ్రహం కట్టాలనే కోరిక నెరవే రడంతో దొడ్డా వెంకయ్య కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.అమెరికా లో అన్న మయ్య విగ్రహం : తెలుగు భాష తియ్యదనం ఖండాంతరాలు దాటుతోంది. మన సంస్కృతీ సంప్రదాయాలు అమెరికా గడ్డపై సగర్వంగా నిలబడబోతున్నాయి. తెలుగునాట తొలి వాగ్గేయకారుడిగా ఖ్యాతి గడించిన పదకవితా పితామహుడు 'తాళ్లపాక అన్నమాచా ర్యుల' వారి వైభవం ఇప్పుడు విశ్వవ్యాప్తం కానుంది. భక్తి, కళ, ఆధునిక సాంకేతికత కలబోతగా ఒక అద్భుత ఘట్టం ఆవిష్కృతం కాబోతోంది. అమెరికాలోని టెనెసీ రాష్ట్రంలో అన్నమయ్య భారీ విగ్రహం కొలువుదీరనుంది. అక్షరాలా 111 అడుగుల ఎత్తులో ఈ పంచలోహ విగ్ర హం ప్రతిష్ఠాత్మకంగా రూపుదిద్దుకుంటోంది.

# కుంభమేళా తరహాలో గోదావరి పుష్కరాలు - నదిలో తేలియాడే విలాస గదులు

**రాజమహేంద్రవరం :**వచ్చే ఏడాది అత్యంత వైభవంగా నిర్వహిం చనున్న గోదావరి పుష్కరాలకు రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ వినూత్న ఏర్పాట్లు చేస్తోంది. పుష్కరాల సమయంలో లక్షలాది మంది యాత్రికులు తరలిరావడంతో ఘాట్ల వద్ద విపరీతమైన రద్దీ నెలకొంటుంది. ఈ సమయంలో వీఐపీలు, ప్రత్యేక అతిథుల దర్శనం, పుణ్యస్నానాల కోసం సామాన్య యాత్రికులను కొంతసేపు ఘాట్ల వద్దకు రాకుండా అదుపు చేయాల్సి వస్తోంది. ఈ ఇబ్బందికర పరిస్థితిని అధిగమించేందుకు అధికారులు సరికొత్త ఆలోచన చేశారు. కుంభమేళా తరహాలో ఏర్పాట్లు: ఉత్తరప్రదేశ్‌లో ని ప్రయాగరాజ్ కుంభమేళాలో అనుసరించిన విధానాన్ని ఇక్కడ అమలు చేయాలని నిర్ణయిం చారు. అందులో భాగంగా గోదావరి నదిలో అత్యాధునిక, విలాసవంతమైన 'ఫ్లోటింగ్ బోట్ల' ను అందుబాటులోకి తీసుకురానున్నారు. ఉన్నత స్థాయి అధికారులు, సినీ ప్రముఖులు, ప్రముఖ



వ్యాపారవేత్తలు, ఇతర రంగాల్లోని నిపుణులు, దేశ విదేశీ ప్రతినిధులు ఈ ఫ్లోటింగ్ బోట్లను వినియోగించుకునేలా సమగ్ర ప్రణాళిక రూపొందించారు. దీనివల్ల ఘాట్ల వద్ద రద్దీ తగ్గి సామాన్య భక్తులకు కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా పుణ్యస్నానాలు ఆచరించే వెసులుబా టు కలుగుతుందని అధికారులు భావిస్తున్నారు. నదిలోనే ఫైవ్ స్టార్ సౌకర్యాలు: ఈ ఫ్లోటింగ్ బోట్లను పూర్తిగా ప్రత్యేక సౌకర్యాలతో తీర్చిది ద్దనున్నారు. ప్రతి బోటులోనూ ఏసీతో కూడిన వ్యక్తిగత గదులు, అటాచ్డ్ బాత్రూమ్‌లు, విశ్రాం తి గదులు ఏర్పాటు చేస్తారు. పుణ్యస్నానం కోసం నదిలోకి దిగేందుకు ప్రత్యేకం గా సురక్షిత మైన మెట్లు, ప్లాట్‌ఫాంలు ఉంటాయి. స్నానం పూర్తయిన వెంటనే బోటులోని గదుల్లోకి వెళ్లి విశ్రాంతి తీసుకునే సౌకర్యం కల్పిస్తారు. దీంతో వీఐపీలు ఎక్కువ సమయం నది ఒడ్డున వేచి ఉండాల్సిన అవసరం లేకుండా, నదిలోనే ప్రశాంతంగా గడిపే అవకాశం ఉంటుంది.పూ జలకు ప్రత్యేక ఏర్పాట్లు: అంతేకాకుండా పుష్కర స్నానం అనంతరం పితృదేవతలకు తర్పణాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించుకునేం దుకు బోట్లలోనే ప్రత్యేక స్థలాన్ని కేటాయించను న్నారు. అవసరమైన పూజా సామగ్రి, పురోహి తుల సేవలను కూడా అందుబాటులో ఉంచేలా ప్రణాళికలు చేస్తున్నారు. భద్రతా పరంగా బోటు చుట్టూ లైఫ్ గార్డులు, ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బందిని మోహరించనున్నారు. పూర్తి స్థాయిలో సీసీ కెమెరాల నిఘా, వైద్య సిబ్బంది, అంబులెన్స్ బోట్లను కూడా సిద్ధం చేస్తున్నారు.ప్రైవేట్ భాగస్వామ్యంతో నిర్వహణ: ఈ ఫ్లోటింగ్ బోట్ల నిర్వహణను ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యంతో చేపట్టాలని యోచిస్తున్నారు. ఇప్పటికే పలు ప్రైవేట్ సంస్థలు ఈ ప్రాజెక్టుపై ఆసక్తి చూపుతున్నాయి. ఒక్కో బోటులో 4 నుంచి 8 మంది వరకు బస చేసేలా డిజైన్లు రూపొందిస్తున్నారు. బుకింగ్ విధానం, ధరలను త్వరలోనే ఖరారు చేయనున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ తెలిపారు. పుష్కరాలకు వచ్చే వీఐపీలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, గోదావరి పుణ్యస్నానం ఆధ్యాత్మికతతో పాటు విలాసాన్ని కూడా అందించడమే తమ లక్ష్యమని అధికారులు స్పష్టం చేశారు.

# అమరావతి స్టీల్ బ్రిడ్జిపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు: ఏడీసీఎల్

**అమరావతి, మే 15 :** బకింగ్ హామ్ కెనాల్‌పై నిర్మిస్తున్న స్టీల్ బ్రిడ్జి గడ్డర్లు ఒరిగిపోయాయ ంటూ వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవమని అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏడీసీఎల్) స్పష్టం చేసింది. ఏడీసీఎల్ విడుదల చేసిన వివరణలో, స్టీల్ బ్రిడ్జిల నిర్మాణంలో అత్యంత పొడవైన గడ్డర్లను ప్రత్యేక సాంకేతిక



విధానాలతో తయారుచేసి జాయింట్ చేస్తారని తెలిపింది. ఈ ప్రక్రియలో గడ్డర్లు మిల్లీమీటర్ల స్థాయిలో ఖచ్చితత్వంతో బేరింగ్‌లపై అమర్చాల్సి ఉంటుందని పేర్కొంది.ఒకవేళ గడ్డర్లు సరైన స్ట్రెయిట్ లైన్‌లో కూర్చోని పరిస్థితుల్లో, జాయింట్లను విడదీసి మళ్లీ సరిచేయడం సాధారణ సాంకేతిక ప్రక్రియేనని వివరించింది. వంతెన నిర్మాణంలో ఎలాంటి లోపాలు లేవని, నిర్మాణ భాగాలను తొలగించా ల్సిన అవసరం కూడా రాలేదని ఏడీసీఎల్ స్పష్టం చేసింది. గడ్డర్ల అమరికలో ఇంజినీరింగ్ ప్రమా ణాల ప్రకారం చిన్న సవరణలు మాత్రమే చేపట్టినట్లు తెలిపింది. స్టీల్ బ్రిడ్జి నిర్మా ణం అత్యంత భద్రతా ప్రమాణాలతో కొనసా గుతోందని అధికారులు వెల్లడించారు. బకింగ్ హామ్ కెనాల్‌పై నిర్మిస్తున్న ఈ స్టీల్ వంతెన ఆధునిక సాంకేతికతతో రూపుదిద్దు కుంటో ందని, దీని నిర్మాణంలో నాణ్యత, భద్రత అంశా లకు అత్యున్నత ఇస్తున్నట్లు ఏడీసీఎ ల్ పేర్కొం ్య ప్రచారాలను నమ్మవద్దని విజ్ఞప్తి చేసింది.

# భార్యపై కోపంతో నాలుగేళ్ల కుమార్తెను బావిలో పడేసిన తండ్రి'



**కోరుకొండ, మే 15:** భార్యాభర్తల మధ్య జరిగిన గొడవ.. అభం శుభం తెలియని ఒక పసిప్రాణాన్ని బలితీసుకుంది. కన్న తండ్రే కాలయముడుగా మారి కూతురిని బావిలోకి నెట్టి చంపేసిన అమానుష ఘటన కోరుకొండ మండలం గాదరాడ గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గాదరాడ గ్రామానికి చెందిన రామవరపు రాజు, అతని భార్య మధ్య గత కొంతకాలంగా తరచూ గొడవలు జరుగుతున్నాయి.శుక్రవారం కూడా దంపతుల మధ్య వివాదం చోటుచేసుకుంది. ఈ క్రమంలో ఆగ్రహంతో ఊగిపోయిన రాజు, భార్యపై ఉన్న కక్షతో, ఏ పాపం తెలియని చిన్నారి లహరిని తీసుకువెళ్లి సమీపంలోని ఒక బావిలో పడేశాడు. నీటిలో మునిగి ఊపిరాడక అక్కడికక్కడే మృతి చెందింది లహరి. అప్పటి వరకు కళ్లముందే ఆడుకున్న బిడ్డ నిర్జీవంగా పడి ఉండటం చూసి తల్లి, బంధువులు కన్నీరుమున్నీరవుతున్నారు. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న కోరుకొండ పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కన్నకూతురిని పొట్టనబెట్టుకున్న రాజును పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

# కరవు నేలపై ఫైటర్ జెట్ల హోరు - చంద్రబాబు చొరవతో పుట్టపర్తికి మహర్దశ

**అమరావతి:**ఎన్డీఏను గెలిపించినందుకు రుణం తీర్చుకుంటు న్నామని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. పుట్టపర్తి సమీపంలో 650 ఎకరాల విస్తీర్ణంలో రూ.15,803 కోట్ల భారీ వ్యయంతో నిర్మిం చనున్న అడ్వాన్స్‌డ్ మీడియం కాంబాట్ ఎయిం ్క్రాఫ్ట్ (ఏఎంసీఏ) ప్రాజెక్టుకు కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు సంయుక్తంగా శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా దేశీయంగా ఐదో తరం అత్యాధునిక యుద్ధ విమానాలను తయా రు చేయనున్నారు. ఈ సందర్భంగా కార్యక్ర మంలో పాల్గొన్న లోకేశ్ మాట్లాడుతూ 'కరవు నేలపై ఫైటర్ జెట్లు తెచ్చిన వ్యక్తి సీబీఎన్' అని కొనియాడారు.'ఎన్డీఏను గెలిపించినందుకు రుణం తీర్చుకుంటున్నాం. కరవు నేలపై కార్లు తయారీ పరిశ్రమలు తెచ్చిన మూడు అక్షరాల



వ్యక్తి సీబీఎన్? ఇప్పుడు ఫైటర్ జెట్లు తయారీ పరిశ్రమలు ఈ ప్రాంతానికి తెచ్చారు. ఒకప్పుడు పుట్టపర్తిలో కనీసం వంద ఇళ్లు కూడా లేవు. ఇప్పుడు ప్రపంచానికే అద్భుత ఆధ్యాత్మిక కేంద్రంగా మారింది. 1991లో సత్యసాయిబా బా ఎయిర్‌పోర్టు నిర్మిస్తుంటే చాలా మంది ఆశ్చ ర్యపోయారు. ఆయన విజన్‌ను ఇప్పుడు చూస్తు న్నాం. డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ వల్లే రాష్ట్రానికి మరిన్ని ప్రయోజ నాలు వస్తున్నాయి. దేశంలో నమో అంటే నరేంద్రమోదీ. ఏపీలో నాయుడు, మోదీ జోడీ. ప్రధాని మోదీ, రాజ్‌నా థ్ సింగ్, చంద్రబాబు ముగ్గురికీ 75 ఏళ్లు అయినా 25 ఏళ్ల కుర్రాళ్లలా పని చేస్తున్నారు. 23 నెలల్లో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఏంటో చూపించాం. రాష్ట్రంలో పెట్టుబ డుల వర ద కొనసాగుతో ంది.' -లోకేశ్, మంత్రి కర్నూ లులో హైకోర్టు బెంచ్: రాయలసీమ అభివృ ద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని లోకేశ్ స్పష్టం చేశారు. త్వరలో కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు కాబోతోందని తెలిపారు. దీంతో రాయలసీమ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని లోకేశ్ అన్నారు.రక్షణ రంగంలో కీలక ముందడుగు: ఏఎంసీఏ ప్రాజెక్టు ద్వారా భారత్ స్వదేశీ పరిజ్ఞానంతో ఐదో తరం స్టెల్త్ ఫైటర్ జెట్లను తయారు చేసే సామర్థ్యం సాధిం చనుంది. దీంతో రక్షణ రంగంలో దేశం స్వయం సమృద్ధి దిశగా కీలక ముందడుగు వేయనుంది. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. అనుబంధ పరిశ్రమలు అంచనా.లోకేశ్ పంచులు: వాళ్లది ఫ్యాక్షన్ బ్యాక్ గ్రౌండ్ మనది ఫైటర్ జెట్ బ్యాక్ గ్రౌండ్ అని, వాళ్లది కిడ్నాప్ బ్యాక్ గ్రౌండ్ మనది కియా బ్యాక్ గ్రౌండ్ అంటూ లోకేశ్ పంచులు పేల్చారు. బోత్ ఆర్ నాట్ సేమ్ అంటూ వైఎస్సార్సీపీని ఉద్దేశించి విమర్శించారు.

# పొదుపు చర్యల నేపథ్యంలో టీడీపీ మహానాడు నిర్వహణపై చర్చ

**అమరావతి:** పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధ సంక్షోభ పరిస్థితుల ప్రభావం దేశవ్యాప్తంగా కనిపిస్తున్న వేళ, ప్రధాని ఇచ్చిన పొదుపు పిలు పు నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ మహానాడు నిర్వహణపై పార్టీ అంతర్గతంగా కీలక చర్చ జరుగుతోంది. ఈసారి మహానా డును ఏ స్థాయిలో నిర్వహించాలన్న అంశంపై పార్టీ నేతలు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం.బ్రేక్‌ఫాస్ట్ సమావేశంలో ప్రస్తావన : ముఖ్యమంత్రి కార్యాలయంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ మంత్రులతో నిర్వహించిన బ్రేక్‌ఫాస్ట్ సమావేశంలో ఈ అంశం ప్రధానంగా ప్రస్తావనకు వచ్చినట్లు తెలిసింది. మహానాడును గత సంవత్సరాల మాదిరిగానే మూడు రోజులపాటు నిర్వహించా లా, లేక ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా పరిమిత స్థాయిలో చేపట్టాలా అన్న దానిపై చర్చ జరిగినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. సాధా రణంగా మహానాడులో తొలి రెండు రోజులు పార్టీ ప్రతినిధుల సమావేశాలు నిర్వహించి, అనంతరం చివరి రోజు భారీ బహిరంగ సభ నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. అయితే ఈసారి పరిస్థితులు భిన్నంగా ఉన్నాయ ని కొందరు మంత్రులు అభిప్రాయపడ్డారు. బహిరంగ సభ నిర్వహిస్తే రాష్ట్రం నలుమూలల నుంచి దాదాపు లక్షలాది మంది కార్యకర్తలతో పాటు అభిమానులు కూడా భారీ సంఖ్యలో వాహనాల్లో తరలివచ్చే అవకాశం ఉంటుందని



వారు సూచించారు. ఇంధన వినియోగం, వ్యయభారం, భద్రతా ఏర్పాట్లు వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని పొదుపు చర్యలకు అనుగుణంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని కొందరు మంత్రులు పేర్కొన్న ట్లు సమాచారం.తుది నిర్ణయం పార్టీ అధినేతదే : ఈ నేపథ్యంలో భారీ బహిరంగ సభకు బదులుగా కేవలం ప్రతినిధుల సమావేశాలతోనే మహానాడును పరిమితం చేయాలని కొందరు ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. పార్టీ కార్యక్ర మం సాదాసీదాగా నిర్వహించినా, రాజకీయ సందేశం మాత్రం స్పష్టంగా వెళ్లేలా చూడాలని అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఈ అంశంపై తుది నిర్ణయం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకుంటారని లోకేశ్ సమావేశంలో స్పష్టం చేసినట్లు సమాచారం. ప్రస్తుత జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పార్టీ కూడా బాధ్యతాయుత ధోరణితో వ్యవహరించాలని నాయకత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో ఈసారి మహానాడు నిర్వహణలో మార్పులు ఉండే అవకాశాలపై పార్టీ వర్గాల్లో చర్చ కొనసాగుతోంది.మహానాడు ఏర్పాట్లు : మరోవైపు నెల్లూరు జిల్లాలో తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మక 'మహానాడు' పండుగకు ముమ్మ రంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. మే 27, 28, 29 తేదీల్లో మూడు రోజుల పాటు ఈ మహా సభలు జరగనున్నాయి. రాష్ట్ర భవిష్యత్ కార్యాచరణను నిర్ణయించే ఈ సభల కోసం పసుపు శ్రేణులు శ్రమిస్తున్నాయి. మహానాడు ఏర్పాట్లు, నేతల సన్నాహక సమావేశాలపూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు : మహానాడు సభలను విజయవంతం చేసేందుకు భారీ స్థాయిలో సన్నాహాలు జరుగుతున్నాయి. ఇఫ్కో కిసాన్ సెజ్‌లో మొత్తం 2,200 ఎకరాల భూమి అందుబాటులో ఉంది. ప్రస్తుత మహానాడు అవసరాల కోసం అధికారులు, పార్టీ నేతలు ఇందులో 400 ఎకరాలను ఎంపిక చేశారు. ఇక్కడ దట్టంగా పెరిగిన కంప చెట్లను అత్యంత వేగంగా తొలగిస్తున్నారు. వందల సంఖ్యలో పొక్లెయిన్లు, టిప్పర్లతో రేయింబవళ్లు శ్రమిస్తూ భూమిని చదును చేస్తున్నారు. ఈ 400 ఎకరాల్లో ప్రతిని ధుల సభకు, భారీ భోజనశాలలకు వేర్వేరు బ్లాకులు ఏర్పాటు చేస్తున్నారు. వైద్య శిబిరాలు, వీఐపీల వసతి గృహాలు నిర్మిస్తున్నారు. చివరి రోజు జరిగే భారీ బహిరంగ సభ కోసం ప్రత్యేకంగా పక్కా మైదానాన్ని సిద్ధం చేస్తున్నారు.

# గుంటూరు జిల్లాలో ఫుడ్ పాయిజన్ కలకలం.. 50 మందికి అస్వస్థత




**గుంటూరు జిల్లా, మే 15 :** గుంటూరు జిల్లాలో ఫుడ్ పాయిజన్ ఘటన కలకలం రేపింది. చేబ్రోలు మండలం కొత్తరెడ్డిపాలెంలో జరిగిన ఈ ఘటనలో దాదాపు 50 మంది గ్రామస్థులు అస్వస్థతకు గురయ్యారు. స్థానికంగా ఉన్న బేతస్థ ప్రార్థనా మందిరంలో ఈ నెల 11వ తేదీ నుంచి 13వ తేదీ వరకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా భోజన వసతులు కల్పించారు. అయితే ( గురువారం) రాత్రి మిగిలిపోయిన ఆహారాన్ని శుక్రవారం) కొందరు గ్రామస్థులు తిన్నట్లు సమాచారం. ఆహారం పాడై ఉండటంతో తిన్న కాసేపటికే పలువురు అస్వస్థతకు గురయ్యారు.ఆహారం తిన్న కొద్ది గంటల్లోనే పలువురికి వాంతులు, విరేచనాలు, కడుపునొప్పి వంటి లక్షణాలు కనిపించాయి. ఒక్కసారిగా గ్రామంలో పలువురు అస్వస్థతకు గురికావడంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. పరిస్థితి విషమంగా మారడంతో బాధితులను వెంటనే సమీప ఆస్పత్రులకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉన్న ఆరుగురిని మెరుగైన చికిత్స కోసం తెనాలి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు అధికారులు తెలిపారు.గ్రామంలో ఒకేసారి ఇంతమంది అనారోగ్యానికి గురికావడంతో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే వైద్య బృం దాలు గ్రామానికి చేరుకుని బాధితులకు చికిత్స అందించాయి. అలాగే ఆహార నమూనాలను సేకరించి పరీక్షలకు పంపించినట్లు తెలుస్తోంది. పాడైన ఆహారం కారణంగానే ఫుడ్ పాయిజన్ జరిగినట్లు ప్రాథమికంగా అధికారులు భావిస్తున్నారు.ఈ ఘటనతో కొత్తరెడ్డిపాలెం గ్రామంలో భయాందోళనలు నెలకొన్నాయి. మిగిలిపోయిన ఆహారాన్ని సరైన విధంగా నిల్వ చేయకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని స్థానికులు చెబుతున్నారు.

# భోజ్‌శాల ఆలయ కేసులో ఇండోర్ కోర్టు కీలక తీర్పు



**మధ్యప్రదేశ్ మే15:** భోజ్‌శాల ఆలయ కేసులో ఇండోర్ కోర్టు కీలక తీర్పు ఇచ్చింది. వివాదాస్పద స్థలం ఆలయానిదేనంటూ ఇండోర్ ద్విసభ్య ధర్మాసనం తెలిపింది. ఆలయంలో సరస్వతీదేవి విగ్రహం ఏర్పాటు చేసుకోవచ్చని కోర్టు అనుమతించింది. ఆలయ ప్రాంతాన్ని పురావస్తుశాఖ ఆధీనంలోకి తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. భోజ్‌శాల ఆలయ వివాదం దశాబ్దాలుగా కొనసాగుతోంది. భోజ్‌శాలలోని మధ్యయుగం నాటి స్మారక కట్టడాన్ని హిందూవులు వాగ్దేవి (సరస్వతి) దేవాలయంగా భావిస్తారు. ముస్లింలు దాన్ని కమల్ మౌలా మసీదుగా వ్యవహరిస్తుంటారు. అక్కడ 2003 ఏఎస్ఐ ఒప్పందం ప్రకారం, హిందువులు మంగళవారాల్లో, ముస్లింలు శుక్రవారాల్లో ప్రార్థనలు కొనసాగిస్తున్నారు. అయితే ఈ ప్రదేశంలో ఆరాధన కోసం ప్రత్యేక హక్కులు కోరుతూ హిందూ వర్గం ఈ ఒప్పందాన్ని హైకో ర్టులో సవాలు చేసింది. ఆలయ స్థలం మసీదు కు చెందిందని ముస్లిం వర్గాలు వాదించాయి. 2024లో 98 రోజులపాటు పురావస్తుశాఖ సర్వే నిర్వహించింది. దీనిపై మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ బెంచ్ నేడు విచారణ జరిపింది. 2024 జులై 15న ఇండోర్ కోర్టుకు నివేదిక సమర్పించింది. మసీదుకు ప్రత్యామ్నాయ స్థలం దరఖాస్తు చేసుకోవచ్చని కోర్టు స్పష్టం చేసింది.

# కుల వ్యవస్థను నిర్మూలించాలన్నదే నా వ్యాఖ్యల ఉద్దేశం ఉదయనిధి స్టాలిన్ క్లారిటీ

సనాతన ధర్మాన్ని నిర్మూలించాలన్న వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపుతున్న వేళ తమిళనాడు అసెంబ్లీలో ప్రతిపక్ష నేత, నటుడు ఉదయనిధి స్టాలిన్ వివరణ ఇచ్చారు. తన వ్యాఖ్యలను వక్రీకరిస్తున్నారని, ప్రజలను అగ్ర, నిమ్న కులాల పేరుతో విభజించే వ్యవస్థను మాత్రమే నిర్మూలించాలన్నది తన ఉద్దేశమని పేర్కొన్నారు. ఎవరూ ఆలయాలకు వెళ్లొద్దు అని చెప్పడం తన ఉద్దేశం కాదని వివరించారు. ఆలయాలతో పాటు సమాజంలో ప్రతీ ఒక్కరికీ సమాన హక్కులు ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు ఎక్స్‌లో రాసుకొచ్చారు. ఎవరెన్ని విమర్శలు చేసినా తాను భయపడే వ్యక్తిని కాదని, కులవ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడుతుంటానని ఉదయనిధి స్టాలిన్ చెప్పారు. పెరియార్, అంబేద్కర్, అన్నా, కళైంగర్ సిద్ధాంతాల గురించి కూడా తాను అసెంబ్లీలో మాట్లాడానని తెలిపారు. దేవుడిపై ఉండే నమ్మకానికి తాము వ్యతిరేకం కాదన్న ఉదయనిధి, అసమానతలను, అణచివేతను మాత్రం తీవ్రంగా వ్యతిరేకిస్తామని అన్నారు. కాగా మంగళవారం అసెంబ్లీలో సనాతన ధర్మాన్ని నిర్మూలించాలని ఉధయనిధి వ్యాఖ్యానించారు. అది మనుషులను కులం పేరుతో విభజిస్తుందని పేర్కొన్నారు."నేను తమిళనాడు శాసనసభలో



మాట్లాడినప్పుడు ప్రజలను విభజించే కుల వ్యవస్థను నిర్మూలించాలని చెప్పాను. దీనిపై కొందరు నన్ను విమర్శిస్తున్నారు. నేను భయపడే వ్యక్తిని కాదు. ద్రవిడ ఉద్యమం వ్యతిరేకత నుంచే ఆవిర్భవించింది. ఆ కోణంలో నేను ఒక చిన్న వివరణ ఇవ్వాలని అనుకుంటున్నాను. కుల వ్యవస్థను నిర్మూలించాలని నేను చెప్పినప్పుడు, ఎవరూ దేవాలయాలకు వెళ్లకూడదని అర్థం కాదు. దేవాలయంలోనే కాకుండా సమాజంలో కూడా ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు ఉండాలని దీని అర్థం. పెరియార్, అంబేద్కర్, అన్నా, కరుణానిధి చెప్పిన సూత్రాల గురించి కూడా నేను మాట్లాడాను. దేవుడిపై ఎవరికైనా ఉన్న నమ్మకానికి మేము వ్యతిరేకం కాదు. కానీ అసమానతలను, అణచివేతను మాత్రం మేము తీవ్రంగా వ్యతిరేకిస్తాము.' 'ఉదయనిధి స్టాలిన్, తమిళనాడు ప్రతిపక్ష నేతఅం తకుముందు మంగళవారం తమిళనాడు శాసనసభలో ప్రతిపక్ష నాయకుడిగా తొలిసా రిగా ప్రసంగించిన ఆయన, మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. సనాతన ధర్మం ప్రజలను విభజిస్తుందని ఆరోపిస్తూ దానిని నిర్మూలించాలని అన్నారు. కాగా, 2023 సెప్టెంబర్‌లో అప్పటి మంత్రిగా ఉన్న ఉదయనిధి స్టాలిన్ సనాతన ధర్మాన్ని కచ్చితంగా నిర్మూలించాలంటూ చేసిన వ్యాఖ్యలు పెను దుమారాన్ని రేపాయి. ఆ సమయంలో హిందూ అనుకూల సంస్థల నుంచి ఆయన తీవ్ర విమర్శలను, కోర్టు కేసులను సైతం ఎదుర్కొన్నారు. తాజాగా మరోసారి అలాంటి వ్యాఖ్యలే శాసనసభలో చేశారు. ఇదిలా ఉండగా, సనాతన ధర్మంపై టీవీకే నాయకుడు ఉదయనిధి స్టాలిన్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై తమిళనాడు మంత్రి, టీవీకే ప్రధాన కార్యదర్శి ఆధవ్ అర్జున స్పందించారు. ఈ విషయంపై స్టాలిన్‌కు సరైన అవగాహన లేదని ఆయన అభిప్రాయపడ్డారు. సమాజంలోని లౌకిక స్ఫూర్తిని చెప్పిన ఆయన, రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాల ప్రజలను సమాన గౌరవంతో, సమానత్వంతో చూస్తుందన్నారు. తమిళనాడు రాజకీయ పునాది ఎల్లప్పుడూ సమానత్వ సూత్రంపైనే ఆధారపడి ఉందన్నారు. "ఉదయనిధి స్టాలిన్‌కు సనాతన ధర్మం అంటే ఏమిటో తెలియదు. హిందువులు, ముస్లింలు, క్రైస్తవులను మేము ఎల్లప్పుడూ సమానంగానే చూస్తాము. వ్యక్తిగతంగా నాకు దేవుడిపై నమ్మకం లేదు. కానీ ఒక మంత్రిగా నేను గౌరవించాలి. మేము హిందువులకు వ్యతిరేకం కాదు. మేము హిందుత్వానికి వ్యతిరేకం. హిందుత్వం అంటే ఒక మతాన్ని బలవంతంగా రుద్దడం. నిస్సందేహంగా, మనం అందరినీ సమానంగా చూడాలి. తమిళనాడు ఎల్లప్పుడూ సమానత్వంపైనే ఆధారపడి ఉంటుంది. ఉత్తరాదిలో సనాతన ధర్మం అంటే హిందూమతం అని అర్థం. తమిళనాడులో సనాతన ధర్మం అంటే అసమానత. దీనిపై ఆయన కచ్చితంగా స్పష్టత ఇవ్వాలి. మేము ఎల్లప్పుడూ అసమానతకు వ్యతిరేకం. మేము ఏ మతానికీ వ్యతిరేకం కాదు." అని అర్జున అన్నారు.

# రాజీపడిన ప్రధాని మోదీ - అదానీని కేసుల నుంచి కాపాడేందుకే అమెరికాతో ట్రేడ్ డీల్

**న్యూఢిల్లీ:** కేసుల వల నుంచి గౌతమ్ అదానీని విడిపించేందుకే, అమెరికాకు పూర్తి లబ్ధి చేకూర్చే వాణిజ్య ఒప్పందంపై ప్రధాని మోదీ సంతకం చేశారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. గౌతమ్ అదానీని కేసుల నుంచి కాపాడేందుకు అమెరికాతో బేరసారాలు జరపడం ద్వారా రాజీపడిన ప్రధానిగా నరేంద్ర మోదీ నిలిచారని ఆయన వ్యాఖ్యానించారు. అమెరికా, భారత్ మధ్య జరిగింది ట్రేడ్ డీల్ కాదని, అది బేరసారం మాత్రమేనని రాహుల్ మండి పడ్డారు. ఈమేరకు హిందీలో ఆయన ఒక ట్వీట్ చేశారు. సోలార్ విద్యుత్ కాంట్రాక్టుల కోసం లంచాలు ఇవ్వడంతో పాటు పెట్టుబడిదారులను మోసగించారనే అభియోగాలతో గౌతమ్ అదానీపై 2024 నవంబరులో అమెరికాలో కేసులు నమోదయ్యాయి. ఈ కేసులను ఉపసంహరించుకోవాలని ఇప్పుడు అమెరికా న్యాయశాఖ యోచిస్తోందంటూ అమెరికన్ మీడియాలో కథనాలు వచ్చిన వెంటనే రాహుల్ ఈ ఆరోపణలు చేశారు. అదానీ కోసమే, అమెరికాకు నచ్చినట్టుగా ట్రేడ్ డీల్ : జైరాం రమేశ్ వాణిజ్య ఒప్పందాన్ని అమెరికా ఏకపక్షంగా ప్రతిపాదించినా, ప్రధాని మోదీ ఎందుకు అంగీకరించారో ఎట్టకేలకు తేటతెల్లమైందని కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి (కమ్యూనికేషన్స్ ఇంఛార్జి) జైరాం రమేశ్ అన్నారు. అదానీని కేసుల నుంచి కాపాడేందుకే,





అమెరికాకు మాత్రమే ప్రయోజనాన్ని కల్పించే వాణిజ్య ఒప్పందాన్ని మోదీ కుదుర్చుకున్నారని ఆయన ఆరోపించారు. దేశ ప్రయోజనాల కంటే అమెరికా ప్రెసిడెంట్ ట్రంప్ హెచ్చరికలకే అధిక ప్రాధాన్యతను ఇచ్చి 2025 మే 10న ఆపరేషన్ సిందూర్‌ను ప్రధాని మోదీ అకస్మాత్తుగా ఆపేశారని స్పష్టంగా అర్థమవుతోందన్నారు. ఇప్పుడు మోదానీపై ఉన్న అన్ని అభియోగాలను ఎత్తివేసేందుకు ట్రంప్ ప్రభుత్వం సిద్ధమవుతోందనే కథనాలు వస్తున్నాయని జైరాం రమేశ్ చెప్పారు. దేశ ప్రధాని పదవిలో ఉన్న వ్యక్తి ఇంకా ఎంతగా రాజీపడగలరు అని ఆయన ప్రశ్నించారు. గౌతమ్ అదానీపై అమెరికాలో కేసుల కాలక్రమం అమెరికా కోర్టులో దాఖలైన ఛార్జ్‌షీట్, అంతర్జాతీయ మీడియా నివేదికల ప్రకారం గౌతమ్ అదానీ కేసుతో ముడిపడిన వివరాలు, ఆరోపణలు ఇలా ఉన్నాయి. 2020 - 2024 మధ్య కాలంలో భారతదేశంలో భారీ సోలార్ విద్యుత్ కాంట్రాక్టులను దక్కించుకోవడం కోసం గౌతమ్ అదానీ, సాగర్ అదానీ (అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ డైరెక్టర్), ఇతరులు కలిసి భారత ప్రభుత్వ అధికారులకు దాదాపు రూ.2,500 కోట్ల లంచాలు ఇవ్వడానికి అంగీకరించారని అమెరికా మార్కెట్ నియంత్రణ సంస్థ (యూఎస్ ఎస్ఈసీ - ఖూ ) ఆరోపించింది. ఈ లంచాల ద్వారా దక్కించుకున్న సోలార్ విద్యుత్ సరఫరా కాంట్రాక్టులతో 20 ఏళ్ల కాలంలో దాదాపు రూ.16,500 కోట్ల నికర లాభాన్ని ఆర్జించాలని అదానీ గ్రూప్ ప్రణాళిక వేసిందని యూఎస్ ఎస్ఈసీ పేర్కొంది. తమ కంపెనీలో ఎలాంటి లంచాల వ్యవహారాలు లేవని, పారదర్శకమైన విధానాలు పాటిస్తున్నామని అబద్ధపు ప్రకటనలు చేసి, అమెరికా సంస్థలతో సహా అంతర్జాతీయ మార్కెట్ నుంచి దాదాపు రూ.16,500 కోట్లను రుణాలు, బాండ్ల రూపంలో సేకరించారని అమెరికాలో మరో కేసు నమోదైంది. 2024 నవంబర్ 20: ఈ తేదీన న్యూయార్క్‌లోని బ్రూక్లిన్ ఫెడరల్ కోర్టులో అమెరికా న్యాయశాఖ గౌతమ్ అదానీపై క్రిమినల్ ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. అదే రోజున యూఎస్ ఎస్ఈసీ సివిల్ మోసం కేసును నమోదు చేసింది. 2024 నవంబర్ 21: ఈ వార్త బయటకు రావడంతో భారత స్టాక్ మార్కెట్లో అదానీ గ్రూప్ షేర్లు 20% వరకు పతనమయ్యాయి. అదానీ గ్రూప్ ఈ ఆరోపణలను పూర్తిగా నిరాధారమైనవని కొట్టిపారేసింది. 2025 అదానీ లీగల్ టీమ్ "అమెరికా కోర్టులలో ఈ కేసుల చట్టబద్ధతను, అమెరికాకు ఉన్న అధికార పరిధిని సవాలు చేసింది. సుదీర్ఘంగా చట్టపరమైన పోరాటం చేసింది. 2026 మే 14: అమెరికా వెలుపల జరిగిన వ్యవహారం కావడంతో చట్టపరమైన అధికార పరిధి సరిపోదనే కారణంతో అమెరికా న్యాయ శాఖ క్రిమినల్ కేసులను పూర్తిగా ఎత్తివేయ దానికి సిద్ధమవుతున్నట్లు అమెరికన్ మీడియాలో తాజాగా కథనాలు ప్రచురితమయ్యాయి. 2026 మే 15 (తాజా అప్‌డేట్): అమెరికా మార్కెట్ నియంత్రణ సంస్థ దాఖలు చేసిన సివిల్ కేసులో గౌతమ్ అదానీ, సాగర్ అదానీలు దాదాపు రూ.150 కోట్లకు పైగా జరిమానా చెల్లించడానికి ఒప్పందం కుదుర్చుకుని, వివాదాన్ని ముగించారు.

# నీట్ విద్యార్థి రితిక్ ఆత్మహత్యకు బాధ్యులెవరు?



**ఉత్తర్ ప్రదేశ్:** నీట్ యూజీ 2026 పరీక్ష రద్దుతో ఉత్తర్ ప్రదేశ్‌కు చెందిన విద్యార్థి రితిక్ మిశ్రా ఆత్మహత్య చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ఘటన దేశవ్యాప్తంగా కలకలం సృష్టించింది. పరీక్ష రద్దుతో తీవ్ర మానసిక వేదనకు గురైన రితిక్ బలవన్మరణానికి పాల్పడినట్లు బాధిత కుటుంబం ఆరోపిస్తోంది. విద్యార్థి ఆత్మహత్య ఘటనపై ప్రతిపక్ష పార్టీలు, పలువురు రాజకీయ ప్రముఖులు స్పందిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే రితిక్ మృతిపై కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ ప్రియాంక గాంధీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. లఖింపూర్ ఖేరీలో నీట్ విద్యార్థి రితిక్ మిశ్రా ఆత్మహత్య చేసుకోవడం అత్యంత హృదయ విదారకమని ప్రియాంక గాంధీ అన్నారు. దుఃఖంలో ఉన్న బాధిత కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. నీట్ పరీక్ష రద్దు కావడంతో రితిక్ తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురయ్యాడని విద్యార్థి తల్లిదండ్రులు చెబుతున్నారని ప్రియాంక అన్నారు. పరీక్షల్లో విచ్చలవిడిగా పెరిగిపోతున్న అవినీతి యువత ప్రాణాలను బలి తీసుకుంటోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఏటా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు నాశనమవుతోందని మండిపడ్డారు. ఈ పేపర్ లీక్‌ల పరంపర ఎప్పుడు ఆగుతుంది? అంటూ ప్రశ్నించారు. దీనికి ఎవరు జవాబుదారీతనం వహిస్తారని ప్రియాంక గాంధీ మండిపడ్డారు. కాగా, నీట్ పరీక్ష రద్దుతో తీవ్ర ఆవేదనకు గురైన యూపీకి చెందిన రితిక్ మిశ్రా నిన్న (గురువారం) ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇప్పటికే రెండు సార్లు నీట్ రాసిన విద్యార్థికి సీటు రాలేదు. మూడోసారి అయినా సీటు వస్తుందని భావించిన యువకుడికి పరీక్ష రద్దు షాక్ ఇచ్చినట్లు అయ్యింది. దీంతో అతడు బలవన్మరణానికి పాల్పడ్డాడు.

# భర్తతో కలిసి ప్రియుడ్ని హత్య చేసిన మహిళ.. మృతదేహాన్ని డ్రమ్‌లో కుక్కి పారవేత



**ముంబై:** ఒక మహిళ తన భర్త, సోదరుడు, మరొకరితో కలిసి ప్రియుడ్ని హత్య చేసింది. ఆ తర్వాత మృతదేహాన్ని డ్రమ్‌లో కుక్కి కాలువలో పడేశారు. ఆ వ్యక్తి మిస్సింగ్ ఫిర్యాదుపై దర్యాప్తు చేసిన పోలీసులు ఈ విషయం తెలుసుకుని షాక్ అయ్యారు. మహారాష్ట్రలోని థానే జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ముంబ్రాకు చెందిన అర్బాజ్ మక్సూద్ అలీ ఖాన్, ఏప్రిల్ 3న పని నిమిత్తం దాదర్‌కు వెళ్తున్నట్లు ఇంట్లో చెప్పి బయలుదేరాడు. అతడు ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెతికారు. ఫలితం లేకపోవంతో అర్బాజ్ తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కాగా, మిస్సింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అర్బాజ్ ఫోన్ కాల్స్, లొకేషన్ డేటాను పరిశీలించారు. చివరిసారి వసాయి ప్రాంతంలో అతడు ఉన్నట్లు తెలుసుకున్నారు. అర్బాజ్ ప్రియురాలు మెహజబీన్ షేక్ ఫోన్ లొకేషన్ కూడా ఆ ప్రాంతంలో ఉన్నట్లు తేలింది. దీంతో ఆమెపై అనుమానించిన పోలీసులు అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. మరోవైపు తొలుత బుకాయించిన మెహజబీన్, ఆ తర్వాత నిజాన్ని అంగీకరించినట్లు పోలీస్ అధికారి తెలిపారు.

# జూన్ 21న నీట్ యూజీ రీ ఎగ్జామ్- వచ్చే ఏడాది నుంచి ఆన్‌లైన్‌లోనే

**న్యూఢిల్లీ:** దేశవ్యాప్తంగా లక్షలాది మంది వైద్య విద్యార్థులు ఎదురుచూస్తున్న నీట్ యూజీ రీ-ఎగ్జామ్ తేదీని కేంద్రం ప్రకటించింది. జూన్ 21న నీట్ పరీ క్షను మళ్లీ నిర్వహించనున్నట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ-చీూా అధికారికంగా వెల్లడించింది. మే 3న జరిగిన పరీక్షా ప్రశ్నపత్రం లీక్ అవ్వడంతో ఆ పరీక్షను రద్దు చేసి మళ్లీ నిర్వహిస్తామని పే ర్కొంది. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పె ట్టుకొని ఆ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు తెలి పింది. ఈ నేపథ్యంలో కొత్త తేదీలను చీూా వెల్ల డించింది. పారదర్శకమైన రీతిలో జూన్ 21న పరీక్ష నిర్వహిస్తామని తెలిపింది. అడ్మిట్ కార్డులు, పరీక్షా కేంద్రాల వివరాలను త్వరలోనే అధికారిక వెబ్‌సైట్‌లో పెడతామని పేర్కొంది. పునఃపరీక్ష రాసే విద్యార్థులు ఎలాంటి అదనపు ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. రీఎగ్జామ్‌కు సంబంధించి అధికారిక మార్గాల్లో వచ్చే సమాచారాన్నే విశ్వసించాలని విద్యార్థులను చీూా కోరింది. వచ్చే ఏడాది నుంచి ఆన్‌లైన్‌లో నీట్ పరీక్ష: కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వచ్చే ఏడాది నుంచి ఆన్‌లైన్‌లో నీట్ పరీక్ష నిర్వహిస్తామని కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెల్లడించారు. వచ్చే ఏడాది నీట్





పరీక్షను సీబీటీ విధానంలో నిర్వహిస్తామని, మళ్లీ మాల్ ప్రాక్టీస్ జరగకుండా చూడటమే మా ధ్యేయమని చెప్పారు. జూన్ 21 నుంచి నీట్ రీ-ఎగ్జామ్ నిర్వహిస్తామ న్న కేంద్రమంత్రి, జూన్ 14 నుంచి చేస్తామని తెలిపారు. "జూన్ 21న నీట్ రీఎగ్జామ్ తేదీ ఖరారైంది. ప్రశ్నపత్రం లీక్ వార్తలు రాగానే విచారణకు ఆదేశాలు జారీచేశాం. విద్యార్థులకు ఎలాంటి నష్టం కలగకుండా చర్యలు తీసుకుంటున్నాం. విద్యార్థులు ఎవరూ నష్టపోకూడదనే పరీక్ష రద్దుచేసి మళ్లీ నిర్వహిస్తున్నాం. పరీక్ష పారదర్శకంగా నిర్వహించడమే మా ప్రధాన కర్తవ్యం. విద్యార్థుల భవిష్యత్తు బాగుండాలనేది మా మొదటి ప్రాధాన్యం. పేపర్ లీక్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. నిబంధనలు ఉల్లంఘించిన వారిని ఉపేక్షించబోము. పేపర్ ఎలా లీక్ అయింది? ఎవరి నుంచి ఎక్కడికి వెళ్లిందనేది పూర్తి వివరాలు బహిర్గతమవుతాయి. సీబీఐ దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతోంది. విద్యార్థులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. సామాజిక మాధ్యమాల్లో వచ్చిన వార్తలు చూసి భయపడొద్దు. అడ్మిట్‌కు సంబంధించి ఇంకా మెరుగుపడాల్సిన అవసరం ఉంది. పరీక్ష ఫీజు లేకుండా విద్యార్థులకు ప్రయోజనం కల్పిస్తున్నాం. ప్రశ్నపత్రం లీక్ చేసిన వారిని వదిలిపెట్టేది లేదు సీబీఐ అదే పనిలో ఉంది. మరోసారి ఇలాంటివి పునరావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకుంటున్నాం. వ్యవస్థ బలోపేతానికి మరిన్ని చర్యలు తీసుకుంటాం."

# భోజ్‌శాల కాంప్లెక్స్ హిందువులదే: మధ్యప్రదేశ్ హైకోర్టు తీర్పు

**మధ్యప్రదేశ్:** మధ్యప్రదేశ్‌లోని వివాదాస్పద భోజ్‌శాల కాంప్లెక్స్ హిందూ ఆలయానికే చెందుతుందని మధ్యప్రదేశ్ హైకోర్టు ఇండోర్ ధర్మాసనం సంచలన తీర్పు వెలువరించింది. ఈ మేరకు జస్టిస్ విజయ్ కుమార్ శుక్లా, జస్టిస్ అలోక్ అవస్థిలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. అక్కడ సరస్వతిదేవి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవచ్చని కేంద్రాన్ని ఆదేశించింది. భక్తులకు తగిన వసతులు కల్పించాలని సూచించింది. భోజ్‌శాల కాంప్లెక్స్‌ను స్వాధీనం చేసుకోవాలని పురావస్తు శాఖను ధర్మాసనం ఆదేశించింది. ఈ చారిత్రక కట్టడం పరిరక్షణ, భద్రత, మతపరమైన ఆచారాల నియంత్రణకు సంబంధించి పురావస్తు శాఖకు పర్యవేక్షణ బాధ్యతలను అప్పగించింది. 1958నాటి ఏఎస్ఐ చట్టం



ప్రకారం, ఈ ఆస్తుల బాధ్యత లను ఏఎస్ఐ నిర్వర్తిస్తుందని ధర్మాసనం తెలిపింది. భోజ్‌శాల ఆలయ వ్యవహారాలు, పరిపాలనపై కేంద్ర ప్రభుత్వం, పురావస్తు శాఖ సంయుక్తంగా తుది నిర్ణయం తీసుకుంటాయని తెలిపింది. భవిష్యత్తులో ఈ కట్టడం చారిత్రక నేపథ్యం దెబ్బతినకుండా ఏఎస్ఐ పర్యవేక్షణలో నిర్వహణ కొనసాగుతుందని ధర్మాసనం తెలిపింది. మసీదు నిర్మాణం కోసం ముస్లింలు ప్రత్యామ్నాయ స్థలం కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. పురావస్తు శాఖ ఇటీవల సమర్పించిన 2వేల పేజీల శాస్త్రీయ సర్వే నివేదికను హైకోర్టు పరిగణనలోకి తీసుకుంది. మసీదు నిర్మాణం కంటే ముందే అక్కడ పర్మార్ రాజులకాలంనాటి ఆలయం ఉండేదని, పాత ఆలయ భాగాలతోనే మసీదు నిర్మించారని పురావస్తు శాఖ నివేదికలో పేర్కొంది. ఈ ఆధారాలనే ధర్మాసనం ప్రామాణికంగా తీసుకున్నట్లు తెలుస్తోంది. కోర్టు తీర్పు నేపథ్యంలో మధ్యప్రదేశ్ ప్రభుత్వం ధార్ జిల్లాలో భద్రతను కట్టుదిట్టం చేసింది. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

# ఆ ఫ్యామిలీలో అయిదుగురికి నీట్ ర్యాంక్.. సీబీఐ దర్యాప్తుతో వెలుగులోకి షాకింగ్ నిజాలు



**న్యూఢిల్లీ:** నీట్ యూజీ పేపర్ లీక్ ఘటనపై దర్యాప్తు ముమ్మరంగా సాగుతోంది. అయితే కొన్ని షాకింగ్ విషయాలు తెలిశాయి. 2025 నీట్ పరీక్షలో.. జైపూర్‌కు చెందిన బివాల్ ఫ్యామిలీలోని అయిదుగురు సభ్యులు ఆ పరీక్షను క్లియర్ చేశారు. వాళ్లు ప్రతిష్టాత్మక మెడికల్ కాలేజీల్లో సీట్లు సంపాదించారు. వాళ్లు సాధించిన సక్సెస్ పట్ల దేశం గర్వించింది. ఆ ఫ్యామిలీకి నలుమూలల నుంచి కంగ్రాట్స్ వెల్లువెత్తాయి. దినేశ్ బివాల్ అనే వ్యక్తి తన ఫేస్‌బుక్‌లో 2025 నవంబర్ 6వ తేదీన ఓ పోస్టు పెట్టారు. తమ అయిదుగురు పిల్లలు నీట్‌లో ర్యాంక్ కొట్టి గవర్నమెంట్ మెడికల్ కాలేజీల్లో సీట్లు సంపాదించారని, దీని పట్ల గర్వంగా ఉందని పేర్కొన్నాడు. అయితే ఆ దినేశ్‌పై ఇప్పుడు ఫోకస్ పడింది. ఏడాది తర్వాత అతనిపై నిఘా పెట్టారు. దినేశ్‌తో పాటు అతని సోదరుడు మంగీలాల్‌ను అరెస్టు చేశారు. నీట్ పేపర్ లీక్ స్కాండల్‌లో మంగీలాల్ మేనల్లుడు వికాశ్ ఉన్నట్లు గుర్తించారు. దీంతో విద్యా వ్యవస్థలో మాఫియా పేరుకుపోయినట్లు భావిస్తున్నారు. మెడికల్ అడ్మిషన్ విధానంలో చాలా లొసగులు ఉన్నట్లు తెలుస్తోంది. బివాల్ ఫ్యామిలీ సక్సెస్ స్టోరీ వెనుక నీట్ పేపర్ లీక్ నెట్వర్క్ ఏమైనా ఉందా అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

Edited,Printed,Published and Owned by Mare Chinnababu , Printed at sravanthi prienters , Rtc Cross Roads ,Hyderabad - 500020. Published at House No : 223 , Gajula Ramaram , Road 1, Hyderabad - 500020, Telangana. Editor : Mare Chinnababu , (TGTEL/33/B45017 ) e-mail : vaarthapatrika@gmail.com , Cell : 9490617567 , 99081 21111